


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
14-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 245

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ పెంపి

### 6నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం



2లో



### హిందువునని నిరూపించుకోవడానికి

# గుడికే వెళ్లక్కర్లేదు

ఇంట్లో దీపం వెలిగించినా సరిపోతుంది

హిందూత్వం ఓ జీవన విధానం

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: హిందూత్వం ఓ జీవన విధానమని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొన్నది. ఒక హిందువు తప్పనిసరిగా గుడికి వెళ్లడం గానీ, ఆచారాలు పాటించడం

2లో



# మదర్, అమూల్ పాల ధరల పెంపు..

నేటి నుంచి అమలు

రూ.1 నుంచి రూ.5 వరకు పెరిగిన ధరలు

# మోదీ కాన్వాయ్ 'తగ్గింపు'

గణనీయంగా తగ్గిన వాహనాల సంఖ్య

గుజరాత్, అస్సాం పర్యటనల్లో పరిమిత సంఖ్యలోనే..

మోదీ బాటలో నడుస్తున్న బీజేపీ ముఖ్యమంత్రులు

ఇంధన పొదుపుపై దృష్టి పెట్టాలని ప్రజలకు పిలుపు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు బీజేపీ ముఖ్యమంత్రులు, నాయకులు పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇంధన వినియోగాన్ని తగ్గించుకోవాలని మోదీ ఇటీవల హైదరాబాద్ పర్యటనలో పిలుపునిచ్చారు.

న్యూఢిల్లీ: ఈ నేపథ్యంలో ఆయన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించారు. ఇటీవల దేశీయ పర్యటనల్లో ఈ మార్పు కనిపించింది. ఎస్పీజీ ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన భద్రతా అంశాలను కొనసాగిస్తూనే వాహనాల తగ్గింపు జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ పర్యటన తర్వాత గుజరాత్, అస్సాం పర్యటనల్లో మోదీ వాహన శ్రేణిలో వాహనాలు తగ్గిపోయాయి. కాన్వాయ్‌ని 50 శాతానికి కుదించాలని,

2లో



### ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌కు

# 'ఔటర్ రింగ్ రోడ్డు'

సీఎం రేవంత్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ఉబెర్ సీఈఓ ఖోస్రోషాహి

పట్టణాభివృద్ధికి 'మెగా' నిర్ణయాలు

మెగా గ్రోత్ కారిడార్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్

హైదరాబాద్: ప్రధాన నగరాలు, పట్టణ ప్రాంతాలను వృద్ధి కేంద్రాలుగా మార్చడంలో భాగంగా మెగా గ్రోత్ కారిడార్ ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం అధికారులతో సమీక్షించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ కేంద్రంగా అభివృద్ధికి బాటలు వేసేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

2లో

# విచారణకు హాజరు కాలేకపోతున్నాను

### పోలీసులకు బండి భగీరథ్ లేఖ

వ్యక్తిగత కారణాల వల్ల హాజరుకాలేకపోతున్నట్లు వెల్లడి

విచారణకు అందుబాటులోకి వచ్చేందుకు మరో రెండు రోజులు కావాలని విజ్ఞప్తి

దర్యాప్తుకు సహకరిస్తానన్న బండి భగీరథ్

విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీని కేటాయించాలని విజ్ఞప్తి



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్, తనపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి బుధవారం పోలీసుల విచారణకు హాజరుకాలేదు.



# అమరావతిలో భారీ మెడికల్ ప్రాజెక్టు..

### బొల్లినేని కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన

- అమరావతి నిడమర్రులో బొల్లినేని మెడికల్ కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- లక్ష మందికి నైపుణ్య శిక్షణ అందించి గ్లోబల్ మెడికల్ హబ్‌గా మార్చడమే లక్ష్యం
- గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేయాలని పారిశ్రామికవేత్తలకు స్పష్టమైన ఆదేశాలు
- అమరావతితో పాటు విశాఖ, రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు వెల్లడి
- డిసెంబరు నాటికి దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు చేస్తామని ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి వైద్య, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే బృహత్ ప్రణాళికకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

2లో

# పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

వరుసగా ఐదోసారి సిఎంగా బాధ్యతలు

ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజర్

ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని



# రైతుల ఖాతాల్లోకి రూ. 4,520 కోట్లు

30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు

పౌరసరఫరాల శాఖ అధికారుల వెల్లడి

హైదరాబాద్,మే13 (ఆర్ఎన్ఎ): 2025-26 రబీ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా మరియు సమర్థవంతంగా నిర్వహించేందుకు పౌరసరఫరాల శాఖ పూర్తి సామర్థ్యంతో

2లో



# విజయ్ అధికారం పదిలం

అసెంబ్లీలో నెగ్గిన బలపరీక్ష

మ్యాజిక్ ఫిగర్ కంటే 26 మంది ఎమ్మెల్యేలు అదనపు మద్దతు

అన్నా డీఎంకే చీలిక వర్గంతో సునాయాసంగా గట్టెక్కిన వైనం

డీఎంకే సభ బహిష్కరణ

**ప్రభాత సూర్య ,తమిళనాడు బ్యూరో:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అనుకున్నది సాధించారు. బలపరీక్షలో నెగ్గారు. అసెంబ్లీలో తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలు విజయ నేతృత్వంలోని ప్రభుత్వం 144 ఓట్ల మెజారిటీతో నెగ్గింది. మొత్తం 234 స్థానాలు ఉన్న అసెంబ్లీలో..

## మదర్, అమూల్ పాల ధరల పెంపు..

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: పెట్రోలే కాదు ఇప్పుడు పాలు కొనడం కూడా సామాన్యునికి భారంగా మారింది. ప్రముఖ అమూల్, మదర్ డెయి రీలు వివిధ రకాల పాల ప్యాకెట్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటిం చాయి. ఈ పెరిగిన కొత్త ధరలు మే 14 నుంచి అమలులోని వస్తాయిని తెలిపాయి. ఫుల్ క్రీమ్ మిల్క్, టోన్డ్ మిల్క్, ఆవు పాలు, గేదె పాలు, ప్రీమియం వేరియంట్లపై ఈ ధరలు పెంపుదల ఉండనుంది. ఉత్పత్తి, ప్యాకెట్ పరిమాణాన్ని బట్టి పెరుగుదల రూపాయి నుంచి ఐదు రూపాయల వరకూ ఉండనుంది. గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జీసీఎం ఎంఎఫ్) ద్వారా మార్కెట్ అయ్యే అమూల్.. పలు క్యాటగి రీలలో లీటరుపై రూపాయి నుంచి రెండు రూపాయల వరకూ పెంచు తున్నట్లు ప్రకటించింది.సవరించిన ధరల ప్రకారం అమూల్ గోల్డ్(ఒక లీటరు) ధర రూ. 68 నుంచి రూ.70కి పెరిగింది. అమూల్ తాజా (ఒక లీటరు) ధర రూ. 55 నుంచి రూ. 57కు చేరుకుంది. ఇక మదర్ డెయిరీ విషయానికొస్తే గేదె పాలు ఒక లీటరు రూ. 75 నుంచి రూ.80కి పెరిగింది. మిగిలిన వేరియట్ల ధరలలో కూడా పెరుగుదల చోటుచేసుకుంది. నిర్వహణ, సేకరణ ఖర్చులు పెరగడం, రవాణా ఛార్జీలు అధికం కావడం, ప్యాకేజీ ఖర్చులు తడిసి మోపెడవడంతో పాల ధరలను పెంచుతున్నట్లు ఈ రెండు డెయిరీలు తెలిపాయి.

## ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌కు ‘ఔటర్ రింగ్ రోడ్డు’

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు అవసరమైన ఎస్టీపీలు డిజైన్ చేయాలని సీఎం ఆదేశించారు. రాబోయే ఎయిర్‌పోర్టులను దృష్టిలో ఉంచుకొని రోడ్లు నిర్మించాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణంలో సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ దేవేందర్‌రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈవీలే లీజుకు తీసుకోవాలి.. ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలని, లీజుకు తీసుకునే వాహనాలు కూడా ఈవీలే ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి చోట పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలలో సోలార్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, పట్టణ కేంద్రంగా డెవలప్‌మెంట్ ప్లానింగ్ ఉండాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్స్, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు అర్బన్ ప్లానింగ్‌లో తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

**టెంపుల్ కారిడార్..**

నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టలను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు చేయాలన్నారు. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లలను కలిపి కారిడార్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ కలిపి కారిడార్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. -- వరంగల్, కరీంనగర్, ఖమ్మం కారిడాడ్ భవిష్యత్ తెలంగాణకు చాలా కీలకం అని సీఎం అన్నారు. ఎయిర్‌పోర్ట్ రాకతో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ పెంపి

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి.

## హిందువునని నిరూపించుకోవడానికి గుడికే వెళ్లక్కర్లేదు

(మొదటి పేజీ తరువాయి)

గానీ అవసరం లేదని, ఇంట్లో దీపం వెలిగించడం కూడా తమ విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి సరిపోతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంతోసహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపైన, దావూదీ బోహ్రాలతోసహా పలు మతాలు పాటించే మత స్వేచ్ఛ పరిధిపైన విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసిహ్, జస్టిస్ ప్రసన్న ఆర్ వారాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి ఉన్నారు. 15వ రోజు విచారణ సందర్భంగా పిటిషనర్లలో ఒకరి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది డాక్టర్ జీ మోహన్ గోపాల్ తన వాదనలు వినిపిస్తూ మతవర్గాల నుండే సామాజిక న్యాయం కోసం డిమాండ్ వెలువడుతున్నదని అన్నారు. హిందూ మతాన్ని ఒక మత విభాగంగా నిర్వచించారు.

# పుదుచ్చేరి సీఎంగా రంగస్వామి ప్రమాణం

పుదుచ్చేరి,మే13: కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రంగస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎన్‌ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

## మోదీ కాన్వాయ్ ‘తగ్గింపు’

సాధ్యమైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలను చేర్చాలని ప్రధానమంత్రి ఆదేశించినట్లు అధికారులు చెప్పారు. శిలాజ ఇంధనాలతో నడిచే కొత్త వాహనాలు కొనుగోలు చేయొద్దని సూచించినట్లు తెలిపారు. అయితే, కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను తగ్గించినప్పటికీ ప్రధాని భద్రత విషయంలో ఎలాంటి తగ్గింపు లేదని ఎస్పీజీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రధానమంత్రి పిలుపునకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. తనతోపాటు రాష్ట్ర మంత్రుల కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఇంధన వినియోగంలో తెలివిగా వ్యవహరించాలని ప్రజలను కోరారు. తన కాన్వాయ్ పరిమాణాన్ని కనిష్ట స్థాయికి తగ్గించుకుంటున్నట్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు. మంత్రులు సైతం ఇదే బాటలో నడవాలని సూచించారు. ఇంధన పొదుపునకు ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యక్తిగత వాహనాలను పక్కనపెట్టి, ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. వాహనాలతో ర్యాలీలు చేయొద్దన్నారు.

**బస్సులు, మెట్రో సేవలను ఉపయోగించుకోవాలి**

ఢిల్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఉపయోగించే అధికారిక వాహనాలపై ముఖ్యమంత్రి రేఖా గుప్తా పరిమితులు విధించారు. ప్రైవేట్ వాహనాలకు బదులుగా కార్‌పూలింగ్ విధానం పాటించాలని, బస్సులు, మెట్రో సేవలను ఎక్కువగా ఉపయోగించుకోవాలని ఢిల్లీ నగర ప్రజలను కోరారు. రాజస్తాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ కూడా తన కాన్వాయ్‌ని తగ్గించాలని, ముఖ్యంగా భద్రతాపరమైన అంశంలో అనవసరంగా వాహనాలను ఉపయోగించకూడదని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా అధికారులు, ప్రజాప్రతినిధులందరూ పొదుపు చర్యలపై వెంటనే దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అధికారిక పర్యటనల కోసం విమానాలను ఉపయోగించే ముందు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నుంచి ముందస్తుగా అనుమతి పొందాలని మహారాష్ట్ర ప్రభుత్వం మంత్రులకు సూచించింది. తాను ఇకపై హెలికాప్టర్లు, విమానాలకు బదులుగా రైళ్లు, రాష్ట్ర రవాణా సంస్థ బస్సులు, ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకుంటానని గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ వెల్లడించారు. ఇంధనాన్ని ఆదా చేయడానికి అధికారిక కాన్వాయ్ పరిమాణాన్ని తగ్గిస్తానని తెలిపారు. విదేశీ ప్రయాణాలను తగ్గించుకోవాలన్న ప్రధానమంత్రి విజ్ఞప్తి నేపథ్యంలో తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నట్లు గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్‌ఈ?ష సంఘ్వీ పేర్కొన్నారు. తాను ఉపయోగించే వాహనాల సంఖ్యను సగానికి తగ్గించుకున్నానని, అవసరమైనప్పుడు మాత్రమే అధికారిక పర్యటనలు చేపడతానని బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ చౌదరీ ప్రకటించారు. తన కాన్వాయ్ పరిమాణాన్ని తగ్గించానని, భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి పెడతానని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తెలిపారు. హిమాచల్ గవర్నర్ కవిందర్ గుప్తా లోక్ భవన్‌ను ఇంధన పరిరక్షణ ప్రాంతంగా ప్రకటించారు. ఇంధన పొదుపు ఉద్యమానికి నాయకత్వం వహించాలని విశ్వవిద్యాలయాలకు విజ్ఞప్తి చేశారు.



## విచారణకు హాజరు కాలేకపోతున్నాను

వ్యక్తిగత కారణాల వల్ల తాను హాజరుకాలేకపోతున్నానని, విచారణకు అందుబాటులోకి వచ్చేందుకు రెండు రోజుల గడువు కావాలని పోలీసులకు లేఖ రాశాడు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులకు మెయిల్ పంపించాడు. మే 8వ తేదీన మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో భగీరథ్‌పై పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసులో భాగంగా బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు విచారణకు హాజరుకావాలని పోలీసులు నిన్న నోటీసులు జారీ చేశారు. అయితే, తక్కువ సమయంలో నోటీసులు అందాయని, తనపై వచ్చిన తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా ఆధారాలు, సమాచారం సేకరించేందుకు సమయం కావాలని భగీరథ్ పోలీసులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని ఆయన స్పష్టం చేశారు. విచారణకు హాజరయ్యేందుకు మరో తేదీని సూచించాలని కోరారు.మరోవైపు, ఈ కేసులో పోలీసులు ఇప్పటికే కఠినమైన పోక్సో సెక్షన్ 5(1), 6ను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే 20 ఏళ్లకు పైగా జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఈ కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో దర్యాప్తు వేగవంతమైంది.ఇదిలా ఉండగా, భగీరథ్ ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరగనుంది. తప్పుడు కేసు పెట్టి రూ.5 కోట్లు డిమాండ్ చేశారని బాధితురాలి కుటుంబంపై భగీరథ్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

## విజయ్ అధికారం పదిలం

మెజారిటీ మార్కు 118 కాగా.. మరో 24 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడా పొందింది. విజయ్ ఆశించిన దానికంటే ఎక్కువ మద్దతు లభించింది. దీంతో ఆయన అధికారానికి తాత్కాలికంగా ఎటువంటి డోకా లేదు.

**అతిపెద్ద పార్టీగా..**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీ కే అతి పెద్ద పార్టీగా అవతరించింది. సాధారణ మెజారిటీకి కూత వేటు దూరంలో నిలిచిపోయింది ఆ పార్టీ బలం. 234 స్థానాలు ఉన్న తమిళనాడులో టీవీ కేకు దక్కిన నియోజకవర్గాలు 107. మొత్తం 108 స్థానాలను ఆ పార్టీ దక్కించుకుంది. కానీ రెండు చోట్ల పోటీ చేసిన విజయ్ గెలిచారు. దీంతో ఒక నియోజకవర్గానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దీంతో విజయ్ బలం 107కు పడిపోయింది. అయితే నాటకీయ పరిణామాల నడుమ విజయ్ కు కాంగ్రెస్, వి సి కె, సిపిఐ, సిపిఎం తదితర పార్టీలు మద్దతు ప్రకటించాయి. మరోవైపు అన్నాడీఎంకే లో చీలిక వర్గంలో ఉన్న 22 మంది ఎమ్మెల్యేలు సైతం విజయ్ ప్రభుత్వానికి జై కొట్టారు. దీంతో టీవీ కె సునాయాసంగా బలపరీక్షను నెగ్గింది.

**హార్స్ ట్రేడింగ్ అంటూ డిఎంకె ఆరోపణ**

మరోవైపు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న డీఎంకే సభ నుంచి వాకౌట్ చేసింది. ప్రతిపక్ష నేత ఉదయనిది స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే సభ్యులు అసెంబ్లీలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఓటింగ్ కు ముందే డీఎంకే ఎమ్మెల్యేలందరూ సభ నుంచి వాకౌట్ చేశారు. రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు టీవీకెను వ్యతిరేకించిన విషయాన్ని లెక్కలతో సహా చెప్పుకొచ్చారు ఉదయనిది స్టాలిన్. హార్స్ ట్రేడింగ్ కు పాల్పడుతున్నారని.. అవినీతిపరుల మద్దతు తీసుకుంటున్నారని విమర్శలు చేశారు. మరోవైపు బిజెపి ఈ ఓటింగ్ లో తటస్థంగా ఉంది.

## రైతుల ఖాతాల్లోకి రూ. 4,520 కోట్లు

పనిచేస్తోంది. ఇప్పటి వరకు విజయవంతంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మార్గదర్శకత్వంలో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా కనీస మద్దతు ధర కింద రూ. 4,520 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసింది. ల్గ÷తులు సన్న మరియు దొడ్డు రకాల ధాన్యాన్ని భారీగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేయగా, మిగిలిన 21 లక్షల మెట్రిక్ టన్నుల మేర దొడ్డురకం ధాన్యాన్ని సేకరించడం జరిగింది. ÷-రస్తుతం ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో, భారీగా వస్తున్న ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని జిల్లాల్లో కలిపి మొత్తం 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు చురుగ్గా పనిచేస్తున్నాయి. ఈ విస్తృతమైన క్షేత్రస్థాయి వ్యవస్థలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 4,350 కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 3,563 కేంద్రాలు, మరియు ఇతర అనుబంధ సంస్థల ద్వారా 662 కేంద్రాలు నడుపబడుతున్నాయి. కొనుగోలు కార్యకలాపాలు సజావుగా సాగడానికి మరియు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని పూర్తిగా సంరక్షించడానికి, పౌరసరఫరాల శాఖ ముందస్తుగానే ఈ కేంద్రాల వద్ద 18.6 కోట్ల గన్నీ బ్యాగ్‌లను మరియు తగిన సంఖ్యలో టార్పాలిన్లను సిద్ధంగా ఉంచింది. క్షేత్రస్థాయిలో నిల్వల సమస్య తలెత్తకుండా మరియు కొనుగోలు కేంద్రాలు ప్రతిరోజూ కొత్త ధాన్యాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండేలా, పౌరసరఫరాల శాఖ వేగవంతమైన రవాణా కార్యకలాపాలను అమలు చేస్తోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా నేరుగా కేంద్రాల నుండి మిల్లులకు తరలించడానికి లారీలు, ట్రాక్టర్లు, డీసీఎంలతో కూడిన సుమారు 11,500 రవాణా వాహనాలను అందుబాటులో ఉంచింది.

## అమరావతిలో భారీ మెడికల్ ప్రాజెక్టు..

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా, నిడమర్రులో “బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్” (బొల్లినేని మెడికల్ కాలేజీ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ) నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ గంటి హరీష్, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై తన దార్శనికతను, ప్రభుత్వ ప్రణాళికలను ఆవిష్కరించారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు రూ.30 వేల కోట్ల సంస్థగా ఎదిగిన విషయాన్ని గుర్తుచేస్తూ, పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తేనే రాష్ట్రానికి, దేశానికి సంపద సృష్టి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతి అభివృద్ధికి అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**గడువులతో కూడిన జవాబుదారీతనం**

“గతంలో రాష్ట్రంలో 23 నెలల పాటు విధ్వంసం, అరాచకం చూశాను. అలాంటి పాలన నా జీవితంలో చూడలేదు. ఇప్పుడు శంకుస్థాపనలతో ఆగిపోకుండా, నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు కూడా జరుపుకోవాలి” అని చంద్రబాబు అన్నారు. ఈ మెడికల్ కాలేజీ, యూనివర్సిటీ నిర్మాణం 2027 నాటికి పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఇటీవలే శంకుస్థాపన చేసిన గూగుల్ క్యాంపస్‌ను 2028 ఆగస్టుకు, ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ మొదటి దశను 2028 డిసెంబరుకు పూర్తి చేయాలని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.

## నడిరోడ్డుపై కరంట్ స్థంభలు
# తగిలితే ప్రాణాలు పైపైకే

### అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ల పనితీరు





**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మే 13)ప్రతినిధి :** మాడుగుల పల్లి మండలం పలు గ్రామాలలో సీ సీ రోడ్ల నిర్మాణం జరుగుతున్న సిసి రోడ్లకు కరెంటు స్తంభాలు అడ్డంగా ఉన్నాయని తెలుసుకోలేని కాంట్రాక్టర్లు తమ పని తాము చేసుకుంటూ అడ్డం వచ్చిన వాటిని తొలగించకుండా సిసి రోడ్లు నిర్మాణం చేపడుతున్న ఇప్పటివరకు కాంట్రాక్టర్ మందలించని విద్యుత్ ఆర్ అండ్ బి అధికారులు అసలేం జరుగుతుంది మామిడాల (అడ్డరోడ్డు) నుండి గోదావరి గూడెం ఎల్లమ్మ గూడెం ఆగా మోత్కూర్ ఇందుగుల వరకు నిర్మించిన రోడ్లలో ఏ ఒక్క ఊర్లోఐన కరెంటు స్తంభాలు తొలగించకుండ రోడ్లు పూర్తి చేయడం జరుగుతుంది.ఇంత పెద్ద పొరపాటు జరుగుతున్న ఈప్పటికి అధికారులు ఎందుకు స్పందించడం లేదు అనే విషయని ప్రజలను ఆలోచనలో ముంచేసింది ప్రజ ధనని అడ్డగోలుగా ఖర్చు చేస్తు ఇష్టనుసరాగా సీ సీ రోడ్లు నిర్మిస్తున్న ఇప్పటివరకు అధికారుల పర్యవేక్షణ లేకుండా నిర్మించిన సిసి రోడ్లపై రాత్రి వేళలో ద్విచక్ర వాహనాలు త్రిచక్ర వాహనా దారులు ప్రయాణించాలంటే ఏ స్తంభానికి తగులుతుందో తెలవక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాహనాలు నడపాలసిన పరిస్థితి. రోడ్లకు మధ్యలో ఉన్న కరెంటు స్తంభాలు కనిపిస్తున్న అటువైపుగా వచ్చి పర్యవేక్షణ చేయని విద్యుత్ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు.

**ప్రాణాలు పోతే ఎవరు బాద్యులు కాంట్రాక్టర్ల ఆర్ అండ్ బి అధికారుల**

దీనికి నిదర్శనం ఆగా మోత్కూర్ గ్రామంలో నడిరోడ్లపై స్తంభాలు ఉంచి సిసి రోడ్లు నిర్మాణం పూర్తిచేయడం జరిగింది. వాహనాదారులు ఏ స్తంభానికి తగులుకొని ప్రాణాలు విడు స్తారో తెలియని పరిస్థితి.ప్రాణాలు పోతే బాధ్యులు ఎవరు కాంట్రాక్టర్ల ఆర్ అండ్ బి అధికారుల? అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంతో వ్యవహరి స్తున్న కాంట్రాక్టలాపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని రోడ్డుమధ్యలో వున్న స్థంబాలను రోడ్డు పక్కకు మార్చాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

## చండూర్ మున్సిపాలిటీలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు...

**ప్రభాత సూర్య చండూర్ -- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**



చండూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తొలగించాలని డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చాలామంది బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని, బెల్ట్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం వల్ల మున్సిపాలిటీలో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, కొట్లాటలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అన్నారు. ఎక్సైజ్ అధికారులు, పోలీస్ శాఖ వారు బెల్ట్ షాపులపై నిఘా పెట్టాలని, నిర్వహించిన వారిపై కేసులు పెట్టి, జరిమానాలు విధించి, బైండోవర్లు చేయాలని అన్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో చాలా వీధులలో బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని, ఉదయం 5:00 గంటల నుండి మద్యం సేవించి చాలామంది మద్యానికి బానిసలు అయ్యారని అన్నారు. మద్యానికి బానిస కాకుండా కుటుంబాలు మరియు సమాజం బాగుండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు నిత్యం బెల్ట్ షాపుల నివారణకు పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, తేలుకుంట్ల రాజకుమారి శేఖర్, కలిమికొండ పారిజాత జనార్ధన్, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు,బుషిపాక వాసు, కటకం రమేష్, కొండ్రెడ్డి మధు, సామ సుజాత యాదవ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, సలీమా షరీఫ్, మొగదాల వెంకన్న ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ పోచాగౌడ్



**ప్రభాత సూర్య నర్సాపూర్ మే13:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రొయ్యపల్లి గ్రామంలో పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సొసైటీ చైర్మెన్ దుర్గా రెడ్డి తో కలిసి సర్పంచ్ అంతారం పోచా గౌడ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ పొచా గౌడ్ మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని,ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని రైతులకు సూచించారు.రైతులకు గిట్టు బాటు ధర రావాలంటే రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు.ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ కూడా చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి,రైతులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి ధాన్యాన్ని రైస్ మిల్లులలో వేగవంతంగా దిగుమతి చేస్తున్న అధికారులు, పోలీసులు

**మిర్యాలగూడ మే 13:-( ప్రభాత సూర్య)** :మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పలు రైస్ మిల్లులలో ఐకెపి కేంద్రాలలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతులను డిఎస్ఓ వెంకటేశం, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ పీఎన్ డి ప్రసాద్ ఆధ్వర్యంలో మిల్లుల వద్ద పర్యవేక్షిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసు బలగాలు బుధవారం రైస్ మిల్లుల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లర్లు దిగుమతి చేస్తున్నారు. మిర్యాలగూడ మండలం, పట్టణ ప్రాంతంలోని రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతిని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మిర్యాలగూడ మిల్లులను సందర్శించి పౌరసరఫరాల శాఖను జాగ్రత్త పరచి ఐకెపి ధాన్యం కొనుగోలు చేసుకొని మిల్లుల వద్ద దిగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరగా పర్యవేక్షణ కొనసాగుతున్నది.



## త్వరలో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ కార్పొరేషన్‌కు పాలకమండలి ఏర్పాటు...

### పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్

**ప్రభాత సూర్య చండూర్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం త్యాగం చేసిన విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులకు తప్పకుండా న్యాయం చేస్తామని త్వరలోనే విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ కు పాలకమండలి ఏర్పాటు చేసి ఆదుకుంటామని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ రోజు (బుధవారం) తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో 33 జిల్లాల సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోశాధికారులు, రాష్ట్ర జిల్లా సంఘాల నాయకులు హైదరాబాద్ గాంధీభవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుల వారిని కలిసి సమర్పించిన నివేదిక ప్రకారం రాష్ట్రంలో 16 లక్షల మంది జనాభా ఉందని పేర్కొనగా... మహేష్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తామని విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సామాజిక వర్గానికి తప్పకుండా న్యాయం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ గారు, గౌరవాధ్యక్షులు డాక్టర్ లాలుకోట వెంకటాచారి గారు, రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ చొల్లేటి కృష్ణమాచార్యులు గారు తదితరులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, బిసి వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతులలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం దాదాపు 42 మంది ఆత్మాహుతికి పాల్పడ్డారని, గత పది సంవత్సరాల నుండి కార్పోరేట్ కల్చర్ ప్రవేశంతో వృత్తులు కొల్పోయి ఉపాధి లేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు,ఆకలిచావులకు గురైనారని పేర్కొన్నారు. గత 60 సంవత్సరాల నుండి విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతి సంక్షేమం కోసం కృషి చేస్తున్న మాతృ సంస్థ ఇదేనని చిన్న చిల్లర సంఘాలను దూరం పెట్టాలని కోరారు.

అన్ని సామాజిక వర్గాలతో పాటు విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సామాజిక వర్గానికి కూడా వెంటనే పాలకమండలి ఏర్పాటు చేసి నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరడంతో పాటు జాతి ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం మొమోరాండం సమర్పించింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి చిలుకూరి లక్ష్మీరామాచారి, తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర, జిల్లా సంఘాల నాయకులు నిజామాబాద్ జిల్లా సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఊరుగొండ సత్య ప్రకాష్ గారు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ యాదోజు శ్రీనివాసా చారి గారు, రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మశ్రీ ఈశ్వరోజు లక్ష్మణా చారి గారు,నగర నాయకులు బ్రహ్మశ్రీ గడుగొడుగుల సదానందా చారి గారు, బ్రహ్మశ్రీ చిలుముల భూషణాచారి గారు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ దేవరకొండ వీరాచారి గారు బ్రహ్మశ్రీ శశిధర్ శిల్పి గారు,బ్రహ్మశ్రీ పులిగిళ్ళ శ్రీనివాసా చారి గారు, బ్రహ్మశ్రీ మారోజు సుదర్శనాచారి గారు, బ్రహ్మశ్రీ పర్వతం శ్రీనివాసా చారి గారు, బ్రహ్మశ్రీ బైరోజు రవీంద్రా చారి గారు,బ్రహ్మశ్రీ సామన్ పల్లి నర్సింహులు గారు, బ్రహ్మశ్రీ అలుగోజు కృష్ణమూర్తి గారు, బ్రహ్మశ్రీ గాదె అమృతాచారి గారు,బ్రహ్మశ్రీ శ్రీ రామోజు నాగ సోమేశ్వరాచారి గారు, బ్రహ్మశ్రీ తాటికొండ మల్లేశం గారు, బ్రహ్మశ్రీ సిద్దోజు వీరన్న గారు, బ్రహ్మశ్రీ కొత్తపల్లి దశరథం గారు, బ్రహ్మశ్రీ వెల్చాల ప్రవీణ్ కుమార్ గారు, బ్రహ్మశ్రీ బెట్ల మహేందర్ గారు, బ్రహ్మశ్రీ కేసోజు వెంకటాచారి గారు, బ్రహ్మశ్రీ కొండోజు వేణుగోపాల్ గారు, బ్రహ్మశ్రీ బొల్లోజు నరిసింహాచారి గారు, రాష్ట్ర, జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీమతి దాసోజు పుష్పలత గారు, శ్రీమతి దంతోజు యశోద గారు,ఉపాధ్యక్షురాలు శ్రీమతి కట్టా అనసూయ గారు, శ్రీమతి పర్వతం వాణి గారు,తదితర రాష్ట్ర జిల్లా సంఘాల నాయకులు, ప్రముఖులు, పెద్దలు పాల్గొన్నారు.



## ఐకెపి ద్వారా వచ్చే ధాన్యం లారీలను ప్రతిరోజు 10 లారీలను దిగుమతి చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**మిర్యాలగూడ మే 13:-( ప్రభాత సూర్య) :** రైస్ మిల్లర్లు ఐకెపి కొనుగోలు కేంద్రాల ధాన్యం లారీలను వెంటనే దింపుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన మిర్యాలగూడలోని వైష్ణవి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రక్ షీట్లు, ఆన్ లోడ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతిరోజు కనీసం10 లారీలు దింపుకోవాలని ఆదేశించారు. వచ్చిన ట్రక్ షీట్లు అన్నింటిని వెంట వెంటనే పంపించడమే కాకుండా, టాబ్ ఎంట్రీ నూటికి నూరు శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మిల్లుల వద్ద నియమించిన పోలీసు, జిపిఓ ఇతర అధికారులు సిబ్బందితో మాట్లాడి ధాన్యం ఆన్లోడ్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ గుమస్తాల కాలనీలో త్వరలో ప్రారంభించనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. గృహ నిర్మాణ, ట్రాన్స్కో, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో పనులను సమీక్షించారు. సాధ్యమైనంత త్వరగా 100 శాతం పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ ఆర్డీఓ ఎస్.రమణారెడ్డి, తహసిల్దార్ పి.శ్రీనివాస్, మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, ఆర్ అండ్ బి డిఇఇ శ్రీనివాస్, ఎంపీడిఓ ఎం. శేషగిరిశర్మ, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నా అభ్యర్థుల ఇంటర్వ్యూ





**మిర్యాలగూడ మే 14:-( ప్రభాత సూర్య):** షెడ్యూల్ కులాల కార్యాచరణ 2025 - 26 సంవత్సరం ఓబిఎంఎంఎస్ ఆన్లైన్ లో ఎలక్ట్రిక్ వెహికల్ రెండు చక్రాల బండి, ఎలక్ట్రిక్ వెహికల్ మూడు చక్రాల బండి ఆటో, పాడి పశువుల, సోలార్ సిస్టం పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులకు ఒకటో కేటగిరీ 35, రెండో కేటగిరి 141, మూడో కేటగిరి 67 మొత్తం 243 అభ్యర్థులకు మండల పరిషత్ మీటింగ్ హాలులో బుధవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. అభ్యర్థుల సిబిల్ స్కోర్ వెరిఫై చేయుటకు సంబంధిత క్లస్టర్ బ్యాంకు అధికారులకు పంపించనున్నారు. తదుపరి నల్లగొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ తగిన చర్యకు పంపించబడును. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్, క్లస్టర్ బ్యాంకు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## తిరుపతమ్మ గోపయ్య అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి

**వేములపల్లి మే 13 ప్రభాత సూర్య న్యూస్:** గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి అన్నారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ తిరుపతమ్మ గోపయ్య, అంకమ్మ తల్లి, నాగులమ్మ తల్లి దేవాలయాల్లో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తి భావం పెంపొందడంతో పాటు సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. తిరుపతమ్మ గోపయ్య అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని ప్రజలు సంప్రదాయాలను పరిరక్షిస్తూ భక్తిశ్రద్ధలతో దేవతలను ఆరాధించాలని సూచించారు.


## ఆమనగల్లులో ఆధ్యాత్మిక సేవ.. దేవాలయానికి భారీ విరాళం

### శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ అభివృద్ధికి సర్పంచ్ ఎలికట్టి భరత్--శ్రావణి దంపతుల రూ.1,00,116 ఆర్థిక సహాయం



**వేములపల్లి మే 13 ప్రభాత సూర్య న్యూస్:** వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో నూతనంగా నిర్మితమవుతున్న తిరుపతమ్మ, గోపయ్య, అంకమ్మతల్లి, నాగులమ్మతల్లి ఆలయాలు గ్రామానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొస్తున్నాయి. గ్రామ ప్రజల ఆకాంక్షల మేరకు భక్తిశ్రద్ధలతో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయానికి లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ ఎలికట్టి భరత్--శ్రావణి దంపతులు రూ.1,00,116ల ఆర్థిక సహాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. దేవాలయ నిర్మాణాభివృద్ధికి ఆయన అందించిన ఈ విరాళం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త ఎలగపల్లి లక్ష్మీ వెంకటేష్ మాట్లాడుతూ, భక్తి భావంతో చేసిన ఈ సహాయం దేవాలయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే భరత్ దంపతులు దేవాలయ నిర్మాణానికి కూడా భారీ విరాళం అందించడం ప్రశంసనీయమని గ్రామస్థులు కొనియాడారు. అనంతరం దేవాలయ కమిటీ నిర్వాహకులు భరత్--శ్రావణి దంపతులను ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో నిలిచిపోయిన చెన్నై ఎక్స్ప్రెస్ ప్రయాణికుల ఇబ్బందులు



**మిర్యాలగూడ మే 13:- (ప్రభాత సూర్య) :** సికింద్రాబాద్ నుండి చెన్నై వెళ్లే చెన్నై ఎక్స్ప్రెస్ రైలు మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో బుధవారం రాత్రి సుమారు ఏడున్నర గంటలకు చేరుకున్న రైలు విద్యుత్ సరఫరా లేక నిలిచి పోయింది. విద్యుత్ లైన్ సాంకేతిక సమస్యతో సుమారు గంట వరకు స్టేషన్ లోనే నిలిచిపోయినది. దీంతో ఎండా కాలం కావడం విపరీతంగా ఎండ ఉండటంతో ఉష్ణోగ్రత్త పెరిగి ఉంది ప్రయాణికులు ముఖ్యంగా చిన్నపిల్లలు ఉక్క పోతతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. నెలకొన్న సాంకేతిక సమస్యను రైల్వే సిబ్బంది సరిచేస్తున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి: ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి



**మిర్యాలగూడ మే 13:-( ప్రభాత సూర్య):** కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బలోపేతం చేయడానికి తమకు తోడ్పాటు అందించాలని, కళాశాలలోని మౌలిక సదుపాయాల గురించి, ఆధునిక ప్రయోగశాలల గురించి, అధ్యాపక బృందం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, కళాశాలలో చేరికలను పెంచడానికి తమతో కలిసి రావాలని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భీమార్జున రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులను కోరారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వారోత్సవం లో భాగంగా మూడవరోజు నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థులు సాధించిన విజయాలు స్థానిక ప్రజా ప్రతినిధుల ఇంటరాక్షన్ కార్యక్రమానికి అధ్యక్షతవహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిలయమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమ ముఖ్య అతిథి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, నూకల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న పేద విద్యార్థులకు అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రోత్సాహకాలు తమ ట్రస్టు ద్వారా అందిస్తామని ప్రిన్సిపాల్ కు హామీ ఇచ్చారు. కళాశాల పూర్వపు ఉద్యోగిని, పూర్వ విద్యార్థిని ప్రస్తుత మిర్యాలగూడ పట్టణ కౌన్సిలర్ నూకల కవితా వేణుగోపాల్ రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ విద్యా వారోత్సవాలను గొప్పగా నిర్వహిస్తున్నందుకు కళాశాల ప్రిన్సిపాల్ ని అభినందించారు. స్థానిక కౌన్సిలర్ ఎ.అశోక్ మాట్లాడుతూ కెఎన్ఎం. కళాశాల గొప్ప చరిత్ర కలిగిన కళాశాల అని, కళాశాల పూర్వ విద్యార్థులు సమాజంలో గొప్ప గొప్ప పదవులలో ఉన్నారని, ఇప్పుడు కళాశాల రూపు రేఖలు యూనివర్సిటీ ని తలపించే విధంగా ఉన్నాయని కొనియాడారు. కె.ఎన్.ఎం. కళాశాల నుండి సెంట్రల్, స్టేట్ యూనివర్సిటీలలో అడ్మిషన్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం కూడా కళాశాల నుండి సెంట్రల్, స్టేట్ యూనివర్సిటీలో విద్యార్థులు సీట్లు సాధించే విధంగా ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహిస్తున్నామని, తద్వారా రాబోయే విద్యా సంవత్సరంలో మరిన్ని సెంట్రల్, స్టేట్ యూనివర్సిటీలలో ర్యాంకులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నూకల చారిటబుల్ ట్రస్ట్ కళాశాలలో పేద విద్యార్థులకు ఫీజుల విషయంలోను, అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాన్ని ఇవ్వడానికి ముందుకు రావడాన్ని స్వాగతిస్తూ నూకల వేణుగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అద్యాపకులు త్రాసు వెంకటరమణ, ఐక్యుఎసి కోఆర్డినేటర్ పి.నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి. రవీందర్, ఎన్సిసి సిటిఓ డాక్టర్ గుమ్మడి నరేష్, , మ్యాథమెటిక్స్ అధ్యాపకురాలు నాగరేఖా రాణి, సీనియర్ అసిస్టెంట్ అరుంధతి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ సార్వభౌర్ధాన్ని కార్పొరేటర్లకు తాకట్టు పెడుతున్న మోడీ ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేయకండి అనడం

## దయ్యాలు వేదాలు వల్లించినట్టుంది ...విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

**మిర్యాలగూడ మే 13:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ ఇటీవల దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయని ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగ పరిచే విధంగా బిజెపి వ్యూహంగా ఉందని దీన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం దామరచర్ల పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో సామాన్య మధ్య తరగతి ప్రజల ఆదాయాలు తగ్గిపోతున్నాయని తద్వారా ప్రజలపై పన్నుల భారం పెరుగుతున్నాయన్నారు. కార్పొరేట్ల పెట్టుబడులు లాభాలు విపరీతంగా దేశంలో పెరుగుతున్నాయి ఇటు సామాన్య ప్రజలపై మోయలేని విధంగా అన్ని వస్తువుల పైన అడ్డు అదుపు లేకుండా పన్నుల భారాలు మోపుతున్నారన్నారు. దేశ ప్రజలను కుదువపెట్టే అప్పు చేస్తున్నారని అదేవిధంగా విదేశీ స్వదేశీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ధారధత్తందేశ చేస్తూ నిర్ణయం తీసుకుంటు సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారన్నారు. ప్రజలకు అవసర మౌలిక సమస్యలను పూర్తిగా వదిలేస్తూ రైతులకు కార్మికులకు వ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేయడానికి పూనుకుంటున్నారని ఇవన్నీ చేస్తూ నీతి బోధనలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నదన్నారు. డీజిల్ పెట్రోల్ వాడకం తగ్గించడం అనే సూక్తులు చెప్పే మోదీ ఆయన మాత్రం రోడ్ షోల పేరుతో విపరీతంగా వాహనాలను వాడుతు ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వ సహకారంతోనే నేడు దేశంలో అంబానీ, అదానీ సంపద రోజురోజుకు పెరగడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మోడీ అసమర్ధ పాలనతో నేడు దేశంలో సామాన్య ప్రజలకు కావాల్సిన నిత్యావసర వస్తువులు గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు . దేశంలోనే అన్ని వర్గాల ప్రజలు ఆలోచన చేస్తున్నారని, రానున్న కాలంలో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పార్టీ జిల్లా నాయకులు ఎం.రవి నాయక్, మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ కమిటీ సభ్యులు దయానంద్, కరీం, మునిషా పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన

**తుర్కపల్లి, మే 13 ప్రభాతసూర్య :** ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం నగర సంకీర్తన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం నుండి ప్రారంభమైన నగర సంకీర్తన వీధులను పులకరింపజేసింది.భక్తులు భజన చేస్తూ స్వామి వారిని కీర్తించారు .ఆధ్యాత్మిక వాతావరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశికం జగదీష్, మడిగే వెంకటస్వామి, తిప్పారం నాగేష్, కందుకూరి అమర్నాథ్, పాముల జంగయ్య, కందుకూరి వేణు, నాగపురి సాయి, ఆకుల సిద్ధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ట్రాఫిక్ పోలీసులకు చలువ కళ్లద్దాలు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట:** జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ చలువ కళ్లద్దాలను పంపిణీ చేశారు. ప్రజల భద్రత కోసం రహదారులపై నిరంతరం సేవలందిస్తున్న ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసుల ఆరోగ్యం కూడా ముఖ్యమని పేర్కొంటూ, ఎండల సమయంలో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బయట విధులు నిర్వర్తించే పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, అలాగే సాధారణ ప్రజలు కూడా ఎండల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తగినంత నీరు తాగడం, తలకు రక్షణ కల్పించడం, అవసరమైతే చలువ కళ్లద్దాలు ఉపయోగించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎస్పీ**

అదేవిధంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ గారు స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ లేకుండా కార్లు నడపడం, అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముందుగా ప్రతి పోలీస్ అధికారులు, సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. గత కొన్ని రోజులుగా జిల్లాలో "అరైవ్ అలైవ్ " కార్యక్రమం ద్వారా ప్రజలకు, వాహనదారులకు విస్తృతంగా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇకపై ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకొని జరిమానాలు విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఎస్పీ తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండిరియాజ్ హుల్ హక్, ఆర్ఐ విజయభాస్కర్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో పాఠశాల విద్యార్థుల కోసం యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రోగ్రామ్

**పటాన్చెరు, మే 13,ప్రభాత సూర్య :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) 8 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం మూడు రోజుల యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రోగ్రామ్ (వైఎల్పీ) స్టార్టప్ బూట్ క్యాంపును నిర్వహించనుంది. ఈ కార్యక్రమం అనుభవపూర్వక, కార్యాచరణ–ఆధారిత అభ్యాసం ద్వారా యువ అభ్యాసకులలో వ్యవస్థాపక ఆలోచనా విధానం, సృజనాత్మకత, నాయకత్వం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో పాల్గొనేవారు ఆరు వేల రూపాయలతో పాటు జీఎస్టీని కూడా చెల్లించాల్సి ఉంటుంది. వైఎల్పీ ఒక ప్రాక్టికల్, పూర్తిగా లీనమయ్యే బ్యూట్ క్యాంపు. ఇది విద్యార్థులకు అవకాశాలను గుర్తించడం, వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేయడం, స్టార్టప్ వ్యవస్థాపకుల వలె పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడటం ద్వారా, వారికి వ్యవస్థాపకత యొక్క ప్రాథమిక అంశాలను పరిచయం చేస్తుంది. సాంప్రదాయ తరగతి గది అభ్యాసానికి భిన్నంగా, ఈ కార్యక్రమం బృంద ఆధారితమైన, ముఖాముఖిగా కొనసాగి, ఆచరణాత్మక అనుభవంపై దృష్టి పెడుతుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో వ్యవస్థాపక నైపుణ్యాల ప్రాముఖ్యతను చాటిచెబుతూ, భవిష్యత్ విజయానికి విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, భావప్రకటన, దృఢత్వం, ఆవిష్కరణ వంటి లక్షణాలు అత్యవసరం అయ్యాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రారంభ దశలోనే ఆయా నైపుణ్యాలను సమకూర్చి, వారిని ఆత్మవిశ్వాసం కలిగిన నాయకులుగా, మార్పు తీసుకువచ్చే వారిగా తీర్చిదిద్దేలా రూపొందించారు. ఈ మూడు రోజుల బ్యూట్ క్యాంపులో వ్యవస్థాపక మనస్తత్వం, అవకాశాలను గుర్తించడం, డిజైన్ థింకింగ్, వ్యాపార నమూనాలు, వినియోగదారులను అర్థం చేసుకోవడం, స్టార్టప్ ఆలోచనను అభివృద్ధి చేయడం, కథ చెప్పడం, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, పిచింగ్ టెక్నిక్ లను వివరించే ఒక క్రమబద్ధమైన పాఠ్యప్రణాళికతో సాగనుంది. తొలి రోజున, విద్యార్థులు వ్యవస్థాపక మనస్తత్వం, వాస్తవ ప్రపంచ సమస్యలను గుర్తించడం, డిజైన్ థింకింగ్, బృంద ఏర్పాటు, ఆలోచనల మథనం వంటి అంశాలపై జరిగే సెషన్ల ద్వారా 'వ్యవస్థాపకుడిగా యోచించడం' నేర్చుకుంటారు. 'మీ ఆలోచనను రూపొందించుకోండి' శీర్షికన జరిగే రెండవ రోజు సెషన్, వ్యాపార నమూనాలను అర్థం చేసుకోవడం, వినియోగదారుల అవసరాలు, స్టార్టప్ ఆలోచనలను మెరుగుపరచడం, ఒక సరళమైన స్టార్టప్ కాన్వాస్ ను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. ఇక మూడవ రోజు, 'ఆత్మవిశ్వాసంతో ఏర్పాటు చేయండి' అనే కార్యక్రమంలో పాల్గొనేవారికి కథ చెప్పడం, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, ప్రశ్నలను ఎదుర్కోవడం, 'షార్క్ ట్యాంక్'-శైలి పిచ్ సెషన్లో ఒక ప్యానెల్ ముందు తమ స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించడం వంటి అంశాలలో శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమం ముగిసేనాటికి, ఇందులో పాల్గొనేవారు వ్యవస్థాపక మనస్తత్వం, మెరుగైన విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలు, జట్టు కృషి, సహకార నైపుణ్యాలు, బహిరంగ ప్రసంగంలో ఆత్మవిశ్వాసం, ఇంకా బూట్ క్యాంప్ సమయంలో అభివృద్ధి చేసిన ఒక క్రమబద్ధమైన స్టార్టప్ ఆలోచనను పొందుతారు. అలాగే దీనిని విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు గీతం వీడీసీని నుంచి ఒక ధ్రువీకరణ పత్రాన్ని కూడా అందుకుంటారు. స్టార్టప్ లు, ఆవిష్కరణలు, వ్యాపారం, సృజనాత్మక సమస్య పరిష్కారం, నాయకత్వం, భావప్రకటనా నైపుణ్యాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుంది. అంతే కాకుండా, ఇది యువ అభ్యాసకులకు విశ్వవిద్యాలయ ప్రాంగణ జీవితంపై విలువైన అవగాహనను, గీతం వీడీసీతో అనుబంధం ఉన్న నిపుణుల నుంచి మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. మరిన్ని వివరాల కోసం వీడీసీ ఉప సంచాలకుడు మహేష్ వారియర్ ౦91 9036217587ను, లేదా ఎఝుతీఅవతీఏస్త్రఝుఎ.వఎబ కు ఈ-మెయిల్ చేయడం ద్వారా గానీ సంప్రదించవచ్చు.

# మే 15 న ఉపాధి హామీ రక్షణ కోసం దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలి..

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పాల్..

**ఆలేరు మే 13 ప్రభాత సూర్య..** విబిజిఆర్ఎస్ఏఎంజి పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 2026 మే 15న నిర్వహించే దేశవ్యాప్త గ్రామీణ సమ్మెలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టించడంలో ఉపాధి హామీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా చెరువుల పూడికతీత, గట్ల నిర్మాణం, మట్టి పనులు, వ్యవసాయ భూములకు రహదారుల ఏర్పాటు, కాలువల నిర్వహణ వంటి పనులను ఉపాధి హామీ కార్మికులే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే కుట్రలో భాగంగానే కొత్త పథకాలను తీసుకొస్తున్నారని ఆరోపించారు. విబిజిఆర్ఎస్ఏఎంజి పేరుతో కొత్త విధానాలను అమలు చేస్తూ కార్మికులను ఉపాధికి దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన



వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో తాగునీరు,నీడ,ప్రథమ చికిత్స వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. చేసిన పనికి ఎంత కూలి వస్తుందో స్పష్టత లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకూలిని రూ. 800లకు పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ,భోగం రమేష్,పొన్నం లక్ష్మయ్య, కేతావత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యా నివారణకై యువత సహకరించాలి: సిఐ రాఘవేందర్ రెడ్డి

## రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు అవగాహ కల్పించిన పోలీసులు.. డ్రాక్స్,గంజాయిని విక్రయించేవారిపై కఠిన చర్యలు తప్పవు...!





**మహేశ్వరం ప్రతినిధి(ప్రభాత సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలో బుధవారం మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణ, అక్రమ గంజాయి రవాణా, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఐ తెలిపారు. ఈ సదస్సులో సీఐ మాట్లాడుతూ.. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అక్రమంగా గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. ఇటీవల ఇతర రాష్ట్రాల నుంచి జీవనోపాధి కోసం వచ్చిన కొందరు వ్యక్తులు సరైన గుర్తింపు కార్డులు లేకుండా సంచరిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. నేపాల్ గ్యాంగ్ తరహా సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆధార్, గుర్తింపు పత్రాలు లేని అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని చెప్పారు. సరైన ఆధారాలు చూపించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎస్సైలు రాఘవేందర్, ధనుంజయ్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల జాబితాను పరిశీలించిన తహసీల్దార్ రవికుమార్

**తుర్కపల్లి, మే 13 ప్రభాతసూర్య :** తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం ఇండ్ల జాబితాను తాసిల్దార్ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్లకు కేటాయించిన బ్లాకులో ఏ ఒక్క భవనమును వదిలివేయకుండా, పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని నెంబర్ రింగును వేయాలని కోరారు. సూపర్వైజర్లు వారికి కేటాయించిన ఎన్యుమరేటర్ల బ్లాక్ లను పరిశీలించమని పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని అన్ని ఇండ్లు సర్వే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్ పాల్గొన్నారు

# సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి దంపతులు ...



యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రముఖ వ్యాపారవేత్త బుక్కల శ్రీనివాస్ స్వప్న దంపతుల 25 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి దంపతులు శ్రీనివాస్ స్వప్న దంపతులను శాలువాతో సత్కరించి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి లడ్డు ప్రసాదం అందజేసి వారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, కస్తూరి వెంకటేష్, మురారిశెట్టి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడు శేషారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 13 (ప్రభాత సూర్య) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు శేషారెడ్డిని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. రుద్ర అశోక్. వేణు యాదవ్. పాపిరెడ్డి. సాయిలు యాదవ్. రాయి విగ్నేష్. మైలారం రాజు. సాయి నరసింహ. పాల్గొన్నారులి.

# గ్యాదపాక యాదగిరి కుటుంబానికి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం.. అందజేసిన జనగాం ఉపేందర్ రెడ్డి..

**ఆలేరు మే 13 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన గ్యాదపాక యాదగిరి తల్లి పదవరోజు సందర్భంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆర్థిక సహాయంగా అందజేశారు. వారి తల్లీ ఆత్మకు శాంతికలగాలని కోరుకుంటూ వారిని పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి , వార్డ్ మెంబర్స్ అచ్చిని బిక్షపతి , గ్యాద పాక లక్ష్మయ్య , మరియు మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, ఇతర కార్యకర్తలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు గుడ్ న్యూస్..

## పంటల మద్దతు ధరను పెంచుతూ కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 13: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి భారీ ఊరటనిచ్చింది. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతుల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా, ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరను ప్రభుత్వం పెంచింది. పెట్టుబడి ఖర్చుపై 50 శాతం అదనంగా కలిపి కొత్త ధరలను ఖరారు చేశారు. వరి క్వింటాల్‌కు రూ. 2,441 గా నిర్ణయించారు. గ్రేడ్-ఏ వరి క్వింటాల్‌కు రూ. 2,461 గా మద్దతు ధరను ఖరారు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ మద్దతు ధర కోసం కేంద్రం ఏకంగా రూ. 2.6 లక్షల కోట్లను కేటాయించడం విశేషం.వ్యవసాయంతో పాటు రవాణా, ఇంధన రంగాలకు కూడా కేంద్ర కేబినెట్ పెద్దపీట వేసింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం తెలిపారు. ఇంధన భద్రత కోసం ఈ పథకానికి రూ. 37,500 కోట్లు కేటాయించారు. సర్కేజీ – ధోలేరా మధ్య సెమీ హై స్పీడ్ డబుల్ రైల్వే లైన్ నిర్మాణం కోసం రూ. 20,065 కోట్లు మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

# ప్లస్ టూ ఫలితాలు విడుదల

న్యూఢిల్లీ,: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 2026 సంవత్సరానికి గాను 12వ తరగతి ఫలితాలను బుధవారం విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం ఉత్తీర్ణత శాతం 85.20గా నమోదైంది. గతేడాది నమోదైన 88.39 శాతంతో పోలిస్తే ఇది సుమారు 3 శాతం తగ్గడం గమనార్హం.ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 17,68,968 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎప్పటిలాగే, ఈసారి కూడా ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. బాలికల ఉత్తీర్ణత శాతం 88.86గా ఉండగా, బాలుర ఉత్తీర్ణత శాతం 82.13గా నమోదైంది. అబ్బాయిల కంటే అమ్మాయిలు 6.73 శాతం అధికంగా ఉత్తీర్ణులయ్యారు.ప్రాంతాల వారీగా చూస్తే, కేరళలోని తిరువనంతపురం 95.62 శాతం ఉత్తీర్ణతతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ రీజియన్ 72.43 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఈసారి సుమారు 1,63,000 మంది విద్యార్థులు కంపార్ట్‌మెంట్ (సప్లిమెంటరీ) కేటగిరీలో ఉన్నారు. ఈ సంఖ్య గతేడాదితో పోలిస్తే 2 శాతానికి పెరిగింది. మరోవైపు, 94,000 మందికి పైగా విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించగా, 17,000 మందికి పైగా 95 శాతానికి పైగా స్కోర్ చేశారు.విద్యార్థులు తమ ఫలితాలను సీబీఎస్ఈ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. మార్క్‌షీట్లు కూడా అందుబాటులో ఉంచినట్లు బోర్డు తెలిపింది.

# విజయ్ బ్యాక్ స్టెప్...



చెన్నై, మే: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ గాణగా, టీవీకే ప్రతినిధి, జ్యోతిష్కుడు రతన్ పండిట్ వెట్రివేల్‌ను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నారు. ఈ మేరకు సీఎం విజయ్‌కి రాజకీయ ప్రత్యేక విభాగం అధికారిగా ఆయన నియామకం రద్దు చేస్తున్నట్లు తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది.ప్రజల నుంచి, ముఖ్యంగా ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత, విమర్శలు రావడంతో ఈ విషయంపై పునరాలోచిస్తామని సీఎం విజయ్ శాసనసభలో వ్యాఖ్యానించారు. సీఎం ఓఎస్డీగా రతన్ పండిట్ వెట్రివేల్ నియామకాన్ని 24 గంటల లోపే రద్దు చేశారు. సీఎం జవయ్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఈ ప్రభుత్వం హార్స్ ట్రేడింగ్ చేయదని, రేసు గుర్రంలా పనిచేస్తుందని ముఖ్యమంత్రి విజయ్ శాసనసభలో స్పష్టం చేశారు. బలపరీక్షకు ముందు సీఎం విజయ్ అసెంబ్లీలో ప్రసంగించారు. 'ఈ ప్రభుత్వం సెక్యూలర్ ప్రభుత్వమే. గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగుతాయి. ప్రతిపక్షాలను శత్రు పక్షాలుగా భావించకుండా పని చేస్తాం. డీఎండీకే ఎమ్మెల్యే ప్రేమలత చేసిన వ్యాఖ్యల గురించి మరోసారి ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం' అన్నారు.

అని ముఖ్యమంత్రి విజయ్ పేర్కొన్నారు.

**ఇంతకీ ప్రేమలత ఏమన్నారు..**

అంతకుముందు విశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో డీఎండీకే ( శాసనసభాపక్ష నేత ప్రేమలత మాట్లాడుతూ.. 'తాను రాజకుటుంబం నుంచి వచ్చిన వాడిని కాదని విజయ్ చెప్పినప్పుడు అందరూ స్వాగతించారు. కానీ ఆయనకు రాజగురువుగా ఉన్న రతన్ పండిట్ వెట్రివేల్‌ను ఓఎస్డీగా నియమించడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజగురువు అయితే వ్యక్తిగతంగా ఉంచుకోవాలి. కానీ ప్రభుత్వ ఉన్నత పదవులు కట్టబెట్టడం సరికాదని' అన్నారు. జ్యోతిష్యుడి నుంచి ప్రభుత్వ అధికారి వరకు.. కానీ..రాధన్ పండిట్ వెట్రివేల్ కేవలం జ్యోతిష్యుడే కాకుండా టీవీకే పార్టీలో అత్యంత క్రియాశీలక వ్యక్తి. అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ ఘనవిజయం సాధిస్తారని ఆయన ముందుగానే జోస్యం చెప్పారు. సీఎం ప్రమాణ స్వీకార సమయాన్ని కూడా ఆయన సలహా మేరకే మార్చారు. తొలుత మే 10 మధ్యాహ్నం 3:45 గంటలకు నిర్ణయించిన ముహూర్తాన్ని మంచిది కాదని పండిట్ చెప్పడంతో ఉదయం 10 గంటలకు మార్చారు. అంతేకాకుండా, విజయ్ జాతక వివరాలకు అనుగుణంగా సంఖ్యాశాస్త్రం, జ్యోతిష్య సూత్రాలను అనుసరించి పార్టీ పేరును ఖరారు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

# బండి భగీరథ్ పై పోస్టర్లు..

## అరెస్ట్ చేస్తామంటున్న పోలీసులు

## రెండు బర్త్ సర్టిఫికెట్లపై అనుమానం



హైదరాబాద్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. మైనర్ బాలికపై అత్యాచారం, వేధింపుల వంటి ఆరోపణలతో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కాగా.. ఈ కేసులో సిట్ అధికారులు విచారణ కూడా జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ విచారణకు హాజరు కావాలంటూ.. నిన్ననే సిట్ అధికారులు బండి భగీరథ్‌కు నోటీసులు జారీ చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఇవాళ ఇప్పటివరకు విచారణకు హాజరు కాకపోవడం గమనార్హం. మరోవైపు.. ఇవాళ తెల్లవారుజామునే హైదరాబాద్ నగర వ్యాప్తంగా బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు అంటూ పోస్టర్లు కనిపించడం తీవ్ర కలకలం రేపుతోంది.హైదరాబాద్ నగరంలోని ప్రముఖ ప్రాంతాలైన జూబ్లీహిల్స్ బస్ స్టాండ్ (జేబీఎస్), సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఖైరతాబాద్ వంటి రద్దీగా ఉండే ప్రదేశాల్లో.. పెద్ద ఎత్తున పోస్టర్లు అంటించారు. ఆ పోస్టర్లపై బండి సంజయ్, బండి భగీరథ్ కలిసి ఉన్న ఫోటోలను ప్రింట్ చేయించారు. ఇక అందులో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు!' అంటూ పైన రాసి ఉంది. ఇక కింద.. 'కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు, పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కనిపించడం లేదు. ఆచూకీ తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి!' అని రాసి ఉంది.తెలుగుతో పాటు ఇంగ్లీష్‌లలో రాసి ఉన్న పోస్టర్లను కూడా గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి అంటించినట్లు తెలుస్తోంది. అయితే ఈ పోస్టర్లను బుధవారం రోజున తెల్లవారుజామున జీహెచ్ఎంసీ సిబ్బంది కొందరు తొలగించారు. ఈ క్రమంలోనే రోడ్లపై వెళ్తున్న పలువురు వాహనదారులు ఆగి.. ఎందుకు తొలగిస్తున్నారంటూ ప్రశ్నించారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో రైలులో కూడా కొంతమంది వ్యక్తులు.. పోస్టర్లు పట్టుకుని.. బండి భగీరథ్ అనే వ్యక్తి కనిపించడం లేదని.. తెలిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని ప్రచారం చేశారు. ఇక గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంచాడని.. అతడి ఆచూకీ ఇంకా దొరకలేదని పోలీసులు పేర్కొంటున్నారు.ఇక ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలోని సిట్.. బండి భగీరథ్ ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజరు కావాలని మంగళవారం రోజునే నోటీసులు జారీ చేసినప్పటికీ.. అతడు రాకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. తనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేయాలంటూ.. బండి భగీరథ్ ఇటీవలె తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. అయితే ఆ పిటిషన్ గురువారం విచారణకు రానుంది.గత కొన్ని రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా పెను సంచలనం రేపిన బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో సినిమాను మించిన ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే బాలిక తల్లి బండి భగీరథ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మొదట పట్టించుకోలేదని.. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరేడ్ గ్రౌండ్స్ సభలో తల్లికుమార్తెలం ఆత్మహత్య చేసుకుంటామని తేల్చి చెప్పడం, సోషల్ మీడియాలో బండి భగీరథ్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఆడియోలు వైరల్ కావడం.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే విమర్శల నేపథ్యంలో.. బండి భగీరథ్‌పై పోక్సో కేసును నమోదు చేసిన సంగతి తెలిసిందే.

# హైదరాబాద్ లో ఆగని నేపాలీల ఆరాచకాలు

హైదరాబాద్ మే 13: రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు మరువక ముందే హైదరాబాద్‌లో మరోచోట నేపాల్ గ్యాంగ్ రెచ్చిపోయింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేపాలీ గ్యాంగ్ ఓ ఇంట్లో దంపతుల కాళ్లు, చేతులు కట్టేసి మత్తు మందు ఇచ్చి 75 తులాల బంగారం, 20 కిలోల వెండి ఎత్తుకెళ్లింది. మొత్తం 8 మంది నేపాల్ గ్యాంగ్ ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. జవహర్‌నగర్ పోలీసులు ఆ ఇంట్లో హార్డ్ డిస్కులు, సీసీ కెమెరా ఫుటేజీని సేకరించారు.మల్కాజిగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌకూరు గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), ఆయన భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) వద్ద కొంతకాలంగా ఓ నేపాలీ జంట నమ్మకంగా పనిచేస్తోంది. సోమవారం రాత్రి తమ బంధువుల బర్త్ డే వేడుకలు చేసుకుంటామని అడిగితే అందుకు వారు ఒప్పుకున్నారు. కొందరిని ఇంటికి పిలిపించారు. ఆ తరువాత రిటైర్డ్ ప్రొఫెసర్ దంపతులు ఆ సిబ్బందితో బర్త్ డే కేక్ కట్ చేపించారు. తరువాత భోజనం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా దాడి చేసి, వారిని బెదిరించి కాళ్లు, చేతులు కట్టేశారు. తమను ప్రాణాలతో వదిలేయమని దంపతులు వేడుకోవడంతో, ఇంట్లోని నగలు, విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు.దోపిడీ అనంతరం నిందితులు దంపతులకు మత్తుమందు కలిపిన పదార్థాలను తినిపించి, గదిలో బంధించి బయట తాళాలు వేసి పరారయ్యారు. మత్తు ప్రభావం వల్ల మంగళవారం మధ్యాహ్నం వరకు వారు స్పృహలోకి రాలేదని తెలుస్తోంది. ఆ తరువాత ప్రొఫెసర్ కిటికీలో నుంచి కేకలు వేయడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

# రెడ్డి అన్నపేరుతో బెట్టింగ్ యాప్

**విశాఖపట్టణం, మే 13:** ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ద్వారా అమాయక యువతను నిలువునా ముంచుతున్న అంతర్రాష్ట్ర ముఠాపై విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. గోవాను కేంద్రంగా చేసుకుని, దేశవ్యాప్తంగా వేల కోట్లతో నెట్‌వర్క్ నడుపుతున్న ఈ భారీ ముఠా ఆట కట్టించేందుకు విశాఖ పోలీసులు ఏకంగా పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా వరకు వెళ్లి ఆపరేషన్ నిర్వహించారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు జరిగిన ఈ హై-వోల్టేజ్ ఆపరేషన్‌లో ప్రధాన సూత్రధారితో సహా ఏడుగురు సభ్యులు పట్టుబడ్డారు.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ ముఠా ఖీఅతీర్ ఖీఘఅతీ్రాశ్రీఘఎ , =వసుఎ ాూఅఘు , జుఇఎఫ్టుఅస్త్రవ666 వంటి పేరుమోసిన బెట్టింగ్ యాప్‌లను విదేశాల నుండి నిర్వహిస్తోంది. గోవా ప్రధాన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో తమ కార్యకలాపాలను విస్తరించింది. సోషల్ మీడియా, టెలిగ్రామ్ లింకుల ద్వారా యువతను ఆకర్షించి, వేర్వేరు వ్యక్తుల పేర్లతో సేకరించిన బ్యాంక్ ఖాతాల ద్వారా భారీగా నగదు లావాదేవీలు సాగిస్తోంది. ఫ్రాంచైజ్ పద్ధతిలో బెట్టింగ్‌ను విస్తరించడం ఈ ముఠా ప్రత్యేకత.నిందితుల మొబైల్ డేటా ఆధారంగా వారు కోల్‌కతాలో ఉన్నట్లు గుర్తించిన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె. భవానీ ప్రసాద్ రావు బృందం, వెంటనే అక్కడకు చేరుకుంది. స్థానిక పోలీసుల సహకారంతో రెజెంట్ పార్క్ ప్రాంతంలోని ఒక నివాస గృహంపై ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో ప్రధాన నిందితుడు పఖరాని కరణ్ అలియాస్ గబ్బర్ తో పాటు సరస అగర్వాల్, అరవింద్ విరిడి, కరణ్ సింగ్, సయాద్ అమనత్ హుస్సేన్, అంబుజ్ గోపి, పరస్ అగర్వాల్‌లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితులను విశాఖ తరలించి కోర్టులో హాజరుపరచగా, వారికి 15 రోజుల రిమాండ్ విధించారు.పోలీసుల తనిఖీల్లో నిందితుల వద్ద నుండి పెద్ద సంఖ్యలో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, బ్యాంక్ పాస్‌బుక్కులు, చెక్ బుక్కులు , పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. ఈ డిజిటల్ ఆధారాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు ఉన్నారు? ఈ డబ్బు ఎక్కడకు మళ్లుతోంది? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. సామాన్యుల జీవితాలతో చెలగాటమాడే ఇలాంటి బెట్టింగ్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# నిడమర్రులో బొల్లినేని మెడికల్ కాలేజీకి చంద్రబాబు శంకుస్థాపన

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి వైద్య, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే బృహత్ ప్రణాళికకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా, నిడమర్రులో "బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్" (బొల్లినేని మెడికల్ కాలేజీ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ) నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ గంటి హరీష్, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై తన దార్శనికతను, ప్రభుత్వ ప్రణాళికలను ఆవిష్కరించారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన కిమ్స్ ఆస్పత్రి ఇప్పుడు రూ.30 వేల కోట్ల సంస్థగా ఎదిగిన విషయాన్ని గుర్తుచేస్తూ, పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తేనే రాష్ట్రానికి, దేశానికి సంపద సృష్టి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతి అభివృద్ధికి అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల

# అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయిలోనే ఆదర్శంగా నిలవాలి

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యా వారోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, ఇంటరాక్టు డిజిటల్ ప్యానెల్స్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యారంగానికి దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. దీని మూలంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. డిగ్రీ, పీజీ, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ప్రముఖ కార్పొరేట్ కంపెనీలతో క్యాంపస్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా లక్ష్యంతో చదివి ఉన్నత విజయాలు సాధించాలని విజ్ఞప్తి చేశారు. జిన్నారం జూనియర్ కళాశాల రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని సూచించారు. కళాశాల అభివృద్ధి కోసం మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని సంబందిత అధికారులు ఆదేశించారు. కళాశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. అతి త్వరలో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్,వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారం జి.వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఫీజురీయింబర్స్‌మెంట్‌కు కొత్త రూల్

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్‌లో పేరు సరిపోలాలి.. లేదంటే దరఖాస్తు ముందుకెళ్లదు. ఈ మేరకు ఫీజుల చెల్లింపు కొత్త విధానంలో తెలంగాణ ప్రభుత్వం సంస్కరణను తీసుకొచ్చింది. తాజా నిర్ణయంతో దాదాపు 20శాతం మంది ఆధార్‌లో మార్పులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఒకవేళ తప్పులు ఉంటే ఈ వేసవి సెలవులుముగిసే లోపు సరి చేసుకోవాలని సూచిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియలో కీలక సంస్కరణను తీసుకొచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులు ట్యూషన్ ఫీజ్, స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో.. పదోతరగతి మెమోలో ఉన్న పేరు.. ఆధార్‌లోని పేరు, ఇంటిపేరు ఒకేలా ఉండాలని ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ ఈ రెండు సరిపోలకపోతే విద్యార్థి దరఖాస్తు ప్రాసెస్ చేయరు.. అక్కడే ఆగిపోతోంది. ఈ మేరకు విద్యార్థులు పదో తరగతి హాల్‌టికెట్ నంబర్, డేట్ ఆఫ్ బర్త్ (పుట్టినతేదీ), ఏ సంవత్సరంలో పదోతరగతి పూర్తయ్యింది వంటి వివరాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులకు సంబంధించి ఈ వివరాలన్నీ సరిపోలితేనే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం వస్తుంది.విద్యార్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో కులం, ఉపకులం, ఆధార్ నంబరు, విద్యార్థి మొబైల్ నంబరు, యూనివర్సిటీ, జిల్లా, మండలం, కాలేజీ పేరు కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ వివరాల్లో పదోతరగతి మెమోలో, ఆధార్‌లో పేరు సరిపోలితేనే దరఖాస్తు ప్రాసెస్ ప్రారంభమవుతుంది. ఇలా విద్యార్థి దరఖాస్తు చేసుకున్న తర్వాత ఓ ఐడీ వస్తుంది.. అప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ దరఖాస్తు తొలివిడత పూర్తవుతుంది. అలాగే రెన్యువల్ విద్యార్థుల ఆధార్, పదోతరగతి పేరు సరిపోలాల్సిందే అంటున్నారు అధికారులు. తొలివిడతలో దరఖాస్తు పూర్తిచేసిన విద్యార్థులు మీసేవ కేంద్రాల్లో ఆధార్ ఆథెంటికేషన్ ప్రాసెస్ పూర్తిచేయాలి. అనంతరం విద్యార్థులు దరఖాస్తులో వివరాలు పూర్తిచేసి, ఆన్‌లైన్లో సమర్పించాల్సి ఉంటుంది.ప్రతి ఏటా రాష్ట్రంలో ట్యూషన్ ఫీజుల కోసం ఏటా 12 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరందరికి ప్రభుత్వం రూ.2400 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులు గతంలో ఆధార్ ధ్రువీకరణ చేస్తే ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరయ్యేది. తెలంగాణలో జాతీయ ఉపకార వేతనాల విధానం ప్రకారం ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థులకు చెల్లిస్తున్నట్లుగా ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు వారి వ్యక్తిగత బ్యాంకు అకౌంట్‌లలో నేరుగా ట్యూషన్ ఫీజులు, స్కాలర్‌షిప్‌లు జమచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.కొత్త విధానం ప్రకారం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలంటే దాదాపు 20 శాతం మంది ఆధార్‌లో పేరు సవరించుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఈ వేసవి సెలవులు ముగిసేలోగా.. ఆధార్‌లో పేర్కొన్న పేరు, ఇంటిపేరులో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు ప్రారంభమయ్యే నాటికి దరఖాస్తు చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. అంతేకాదు తప్పనిసరిగా ఆధార్ మొబైల్ అనుసంధానం చేసుకోవాలి. ఆధార్ లింక్ చేసి ఉన్న బ్యాంక్ అకౌంట్ కూడా ఉండాలి. విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌లో వివరాలు, ఆధార్ నంబర్ తనిఖీ తర్వాతే ఫీజులు మంజూరు చేస్తారు. మంజూరవుతాయి.

## బీఆర్ఎస్ ఖాళీయే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్

తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్యంగా 8 స్థానాలను కైవసం చేసుకుని, ఓట్ల శాతాన్ని భారీగా పెంచుకున్న కమలదళం, ఇప్పుడు మిషన్ 2028 లక్ష్యంగా పావులు కదుపుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడమే కాకుండా, బీఆర్ఎస్‌ను మూడో స్థానానికి పరిమితం చేసేలా బీజేపీ అగ్రనాయకత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. పదేళ్లపాటు చక్రం తిప్పిన బీఆర్ఎస్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఓటమి తర్వాత ఆ పార్టీ నుంచి వలసలు కొనసాగుతుండగా, వాటిని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో బీజేపీ విఫలమవుతోంది. కానీ ఇప్పుడు రూటు మార్చాలనుకుంటోంది. నియోజకవర్గస్థాయి నేతలు లేకపోవడం ఆ పార్టీకి సమస్యగా మారింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, బలమైన కేడర్‌ను ఆకర్షించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని డిసైడయింది. బీఆర్ఎస్ రాజకీయ ఉనికి ముగిసింది అనే సంకేతాలను ప్రజల్లోకి బలంగా పంపడం ద్వారా, ఆ పార్టీ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది.బీజేపీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతలుగా ఉన్న ఈటల రాజేందర్ ,కేంద్ర మంత్రి బండి సంజయ్ భిన్నమైన వ్యూహాలతో పనిచేస్తున్నారు. బీఆర్ఎస్ అంతర్గత పరిణామాలు తెలిసిన ఈటల, ఆ పార్టీలోని అసంతృప్త నేతలతో టచ్‌లో ఉంటూ ఆపరేషన్ ఆకర్ష్‌ను పర్యవేక్షిస్తుండగా.. బండి సంజయ్ తనదైన శైలిలో హిందూత్వ ఎజెండా, యువతను ఆకట్టుకునేలా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు. సంస్థాగతంగా బలంగా ఉన్న ప్రాంతాల్లో పట్టు నిలుపుకుంటూనే, బలహీనంగా ఉన్న దక్షిణ తెలంగాణలో పార్టీని విస్తరించడమే వీరిద్దరి ప్రధాన లక్ష్యం.రాష్ట్రంలో ఇప్పుడు రాజకీయాలు క్రమంగా ద్వైపాక్షికంగా మారుతున్నాయి. ఒకప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా ఉన్న పోరు, ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ గా రూపాంతరం చెందుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బలం, రాష్ట్రంలో పెరుగుతున్న ప్రజాదరణను చూపిస్తూ.. భవిష్యత్తులో కాంగ్రెస్‌ను ఢీకొట్టే ఏకైక శక్తి బీజేపీయేనని నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఉనికిని క్రమంగా దెబ్బతీస్తూ, ఆ పార్టీకి ఉన్న ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమించేందుకు కమలనాథులు సిద్ధమయ్యారు.బీఆర్ఎస్ నుంచి వలసలు పెరగడం వల్ల ఆ పార్టీ కేడర్ చెల్లాచెదురవుతోంది. గతంలో కాంగ్రెస్‌ను వ్యతిరేకించిన ఓటర్లు ఇప్పుడు బీఆర్ఎస్‌ను బలహీనంగా భావించి, కమలం వైపు చేరుతారని నమ్ముతున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు బీజేపీ స్టేట్ ఆఫీస్‌కు రావడం పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో కలిసి ఢిల్లీలో నరేంద్ర మోదీని కలిశారు. దీంతో బీఆర్ఎస్‌లో ఒక్కసారిగా కలకలం రేగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో సహా కమలం గూటికి చేరేందుకు రెడీ అయ్యారన్న వార్తలు



వస్తున్నాయి. అయితే బీజేపీలో చేరికపై మల్లారెడ్డి కోడలు ప్రీతీరెడ్డి క్లారిటీ ఇచ్చినా..వారి కుటుంబం వేస్తున్న అడుగులు బీజేపీలో చేరేలా ఉన్నాయనే చర్చ నడుస్తోంది. ఇప్పుడు ఇదే అంశం బీఆర్ఎస్‌లోనూ చర్చకు దారి తీసిందంటున్నారు. నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి, కోడలు ప్రీతీరెడ్డి బీజేపీలో చేరబోతున్నారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. బీజేపీ నేతలు కూడా ఈ అంశంపై నర్మగర్భంగా స్పందిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.ఇక గ్రేటర్‌లో కీలకంగా ఉన్న కాంగ్రెస్ నేతలే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్‌కు తెర లేపేందుకు సిద్ధమయ్యారట కమలనాథులు. గ్రేటర్ పరిధిలో ఉన్న ఒక్కరిద్దరు కాంగ్రెస్ సీనియర్ నేతలను చేర్చుకునేలా పావులు కదుపుతున్నారట. జీహెచ్ఎంసీ, మల్కాజ్ గిరి కార్పొరేషన్, సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో పాగా వేసేలా బలమైన నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. నరేంద్ర మోదీ సభ వేదికగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను బీజేపీలోకి తీసుకోవడం ద్వారా ఆ రెండు పార్టీలకు షాక్ ఇవ్వాలనే ప్లాన్ నడుస్తోందట.మోదీ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్టేట్ బీజేపీ లీడర్లు..ఇక మోదీ సభకు ముందు, ఆ తర్వాత అన్నట్టుగా పార్టీ దూకుడు పెంచాలని డిసైడ్ అయ్యారట. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఉన్న బలమైన నేతలను, ఆయా పార్టీలో ఉన్న అసంతృప్త నేతలను ఐడెంటిఫై చేసి వారిని దశల వారీగా కమలం గూటికి చేర్చుకోవాలనేది ప్లాన్ అంటున్నారు. మరి మోదీ సభ వేదికగా బీజేపీలో చేరేదెవరో చూడాలి 2028 నాటికి తెలంగాణలో అధికారం చేపట్టడం అసాధ్యం కాదని పార్టీ గట్టి నమ్మకంతో ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతున్న మాట వాస్తవం. పార్లమెంట్ ఫలితాల జోష్‌ను అలాగే కొనసాగించి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తేనే మిషన్ 2028 విజయవంతం అవుతుంది. బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా దెబ్బతీసి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంలో బీజేపీ ఎంతవరకు సఫలమవుతుందనే దానిపైనే ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంది.



## కాంగ్రెస్ పార్టీలో పదవుల చిచ్చు

అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల పంపకం అనేది ఏ పార్టీకైనా ఒక కత్తిమీద సాము లాంటిదే. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉండి, కష్టకాలంలో పార్టీ జెండా మోసిన అసలైన కార్యకర్తలకు గుర్తింపు దక్కనప్పుడు వారిలో ఆవేదన కలగడం సహజం. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో కనిపిస్తున్న ఈ పరిణామాలు చూస్తుంటే, పార్టీని గెలిపించిన 'గ్రౌండ్ లెవల్' నేతలు ఇప్పుడు తమ ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అర్థమవుతోంది. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత అసంతృప్తి చల్లారకముందే, ఇప్పుడు ఖమ్మం, మంచిర్యాల జిల్లాల్లో కూడా అసమ్మతి సెగలు రేగడం గమనార్హం తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో పదవుల పంపకం చిచ్చు రేపుతోంది. క్షేత్ర స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన తమను విస్మరించి, కొత్తగా వచ్చిన వారికి లేదా ఒకే వర్గానికి పెద్దపీట వేస్తున్నారని సీనియర్ నాయకులు మండిపడుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో రాజీనామాల పర్వం కొనసాగుతుండడం పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. ఖమ్మంలో రేణుకా చౌదరి వర్గం ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న రేణుకా చౌదరి వర్గం ఇప్పుడు బహిరంగంగానే తమ నిరసనను వ్యక్తం చేస్తోంది. జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల్లో రేణుకా చౌదరి వర్గానికి చెందిన ఒక్క నేతకు కూడా పదవి దక్కకపోవడంపై ఆ వర్గం తీవ్ర ఆగ్రహంతో ఉంది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. 'పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పనిచేసిన మాకు గుర్తింపు ఎక్కడ?' అని వారు నిలదీస్తున్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఎమ్మెల్యే వినోద్ గెలుపునకు అహర్నిశలు శ్రమించిన సీనియర్లను కాదని, కొత్త వారికి పదవులు కట్టబెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలకు నిరసనగా కాసీపేట మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు పార్టీకి రాజీనామా చేశారు. ఇది పార్టీ క్యాడర్‌లో గందరగోళానికి దారితీస్తోంది. నిజమైన కార్యకర్తల ఆవేదన పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన వారు ఇప్పుడు తమను 'సెకండ్ క్లాస్' సిటిజన్స్‌లా చూస్తున్నారని భావిస్తున్నారు. పదవులన్నీ కేవలం ఒకే వర్గానికి లేదా ఒకే నాయకుడి అనుచరులకే ఎలా ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత పెరగడం, పాత తరం నాయకులను పక్కన పెట్టడం వల్ల పార్టీ అంతర్గత క్రమశిక్షణ దెబ్బతింటోందని విశ్లేషకులు భావిస్తున్నారు. జీవన్ రెడ్డి వంటి ఉద్ధండులే పార్టీని వీడుతున్నారనే వార్తల నేపథ్యంలో, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ అసమ్మతిని ఎలా చల్లారుస్తారన్నది ఆసక్తికరంగా మారింది. జిల్లాల్లో పేరుకుపోయిన ఈ అసంతృప్తిని త్వరగా పరిష్కరించకపోతే, అది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



## కవితకు తమిళ ఎన్నికల ఊపు

భారత్ రాజకీయాల్లో తమిళనాడు ఎప్పుడూ కొత్త ట్రెండ్ సృష్టిస్తూ వస్తోంది. తాజా ఫలితాల్లో ఇది మరోసారి రుజువు చేసింది. ఇప్పుడు ఈ మార్పు దేశ రాజకీయాలను మార్చబోతోందనే చర్చ మొదలైంది. ఇప్పుడు ఇక్కడ ప్రజలు ఇచ్చిన తీర్పు ఒక రాష్ట్రానికే పరిమితం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. తమిళ ప్రజలు పంపిన ఈ సంకేతం దేశమంతటా ప్రతిధ్వనిస్తుందని అభిప్రాయపడ్డారు. తమిళనాడులో కొత్త రాజకీయ శక్తులు, ముఖ్యంగా నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే సాధిస్తున్న విజయాన్ని పరోక్షంగా కవిత ప్రస్తావించారు. దీనిపై సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని పోస్టు చేశారు. ఆమె మాటల్లో చెప్పాలంటే ఇది కేవలం ఒక ఎన్నికల ఫలితం కాదు, పాత రాజకీయ చరిత్రను తిరగరాయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. భ్రష్టు పట్టిపోయిన ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని, కొత్త తరం నాయకత్వం, విభిన్నమైన రాజకీయ ఆలోచనలు ప్రజల ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు పాత పద్ధతులతో ఎందుకు విసిగిపోయారని కవిత అన్నారు. కేవలం అధికారమే పరమావధిగా పని చేసే నాయకుల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. వారిపై ఉన్న అసహనం కారణంగానే ప్రజలు ప్రత్యామ్నాయ శక్తులవైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. వ్యవస్థలో పేరుకుపోయిన లోపాలను సరిదిద్దాలంటే కొత్త రాజకీయ శక్తులు రావాడం అనివార్యమని అభిప్రాయపడ్డారు.తెలంగాణలో తనదైన ముద్ర రాజకీయ ముద్ర వేయాలని చూస్తున్న కవితకు తమిళనాడు ఎన్నికల ఫలితం ఒక ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి. అందుకే రాజకీయ చరిత్రను తిరగరాయాల్సిన సమయం వచ్చిందని ఆమె చేసిన కామెంట్స్ టీఆర్ఎస్ ఆలోచనను స్పష్టం చేస్తున్నాయి. కొత్తగా పార్టీ పెట్టిన తను కొత్త ఆలోచనలతో వస్తున్నానని ప్రజలకు మంచి చేసే తమలాంటి వారిని ప్రజలు ఆదరించాలని చెబుతున్నారు. బీఆర్ఎస్‌తో విభేదించిన కవిత గత నెలలోనే టీఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీ పెట్టారు. ఐదు ముఖ్యమైన లక్ష్యాలతో పార్టీ పెట్టినట్టు వెల్లడించారు. వాటి కోసం తాను పోరాడతానని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమిళనాడులో కూడా పార్టీ పెట్టిన రెండేళ్లలోనే ప్రజలకు చేరువైన టీవీకే మాదిరిగానే తాను కూడా ప్రజలు చేరువ అయ్యేందుకు కవిత ప్రయత్నిస్తున్నారు. అందుకే కొత్త తరం ఆలోచనలతో వస్తున్న తమ లాంటి వారికి ప్రజలు ఛాన్స్ ఇవ్వాలని సూచిస్తున్నారు. ఇదే విషయాన్ని తన సోషల్ మీడియా పోస్టు ద్వారా చెప్పుకొచ్చారు.

## ఆగస్ట్ నుంచి మూసీ ప్రాజెక్టు పనులు ప్రారంభం



మూసీ నది సుందరీకరణకు ముహూర్తం ఖరారైంది. ఈ ఏడాది ఆగస్ట్ నుంచి మూసీ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి.మూసీ ప్రాజెక్టుపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ వివరాలను అధికారులు మంత్రులకు అందజేశారు. ఈ నేపథ్యంలో తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఆగస్ట్ నుంచి పనులు ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.మూసీ నది సుందరీకరణ దిశగా అడుగులు పడుతున్నాయి. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టు నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమై వివిధ అంశాలపై చర్చించింది. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ పరిశీలించింది. ఈ నేపథ్యంలోనే తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. తొలి దశ పనులకు సంబంధించి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకుతో చర్చలు ముగిసినట్లు అధికారులు మంత్రులకు తెలియజేశారు.మరోవైపు ప్రాజెక్టు తొలిదశలో నిర్మాణాలపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్ల మేరకు పనులు ప్రారంభించాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువగా ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని కేబినెట్ సబ్ కమిటీ సూచించింది. మరోవైపు ఆగస్టు నెల నుంచి పనులను ప్రారంభించి.. 2027 డిసెంబర్ నాటికల్లా పూర్తిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టు ప్రజా భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వారి ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రాజెక్టును రూపొందించాలని అధికారులకు స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రాజెక్టు అలైన్‌మెంట్‌లో మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేసింది.మరోవైపు మొత్తం 55 కిలోమీటర్ల మేరకు మూసీ ప్రాజెక్టును చేపడుతున్నారు. 5 దశల్లో ఈ ప్రాజెక్టు పనులు జరగనున్నాయి. తొలి దశలో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌ల నుంచి బాపుఘాట్ వరకూ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రాజెక్టులో భాగంగా మూసీ నదిలోని చెత్తను తొలగిస్తారు. రివర్ బెడ్ ప్రొఫైలింగ్ చేపడతారు. రిటైనింగ్ వాల్స్, రెండు వైపులా రహదారులు, మురుగు కాలువలు, బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపడతారు.డిసెంబర్ 2027 నాటికల్లా ప్రాజెక్టును పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతోంది




## రికార్డు స్థాయిలో మారుతి కార్ల ఉత్పత్తి


న్యూఢిల్లీ: కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ మరో రికార్డును సృష్టించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ 23.4 లక్షల యూనిట్ల వాహనాలను ఉత్పత్తి చేసింది. ఒకే ఏడాది ఇంతటి స్థాయిలో వాహనాలను ఉత్పత్తి చేయడం ఇదే తొలిసారని కంపెనీ పేర్కొంది. కేవలం ప్యాసింజర్ వాహనాలను భారత్‌కు తయారు చేసి ఈ రికార్డు నెలకొల్పినట్టు దేశీయ ఆటోమొబైల్ తయారీదారుల సంఘం(సియామ్) తాజాగా వెల్లడించింది. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ, సీఈవో హిసాచి తకేచి మాట్లాడుతూ..ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో కార్లను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ ఒకే దేశంలో ఒకే ఏడాది ఇంతటి స్థాయిలో ఉత్పత్తి జరుపడం ఇదే తొలిసారని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0ని ప్రకటించడంతోపాటు మార్కెట్లు మరింత బలోపేతం కావడం, చిన్న స్థాయి కార్లకు పెరుగుతున్న డిమాండ్‌తో కార్ల అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఏటా ఉత్పత్తి సామర్థ్యాన్ని 40 లక్షలకు పెంచుకునేయోచనలో ఉన్నట్టు ఆయన తెలిపారు. గతేడాది డిజైర్, ఫ్రాంక్స్, స్విఫ్ట్, ఎర్టిగా, బాలెనో మాడళ్లు అత్యధికంగా అమ్ముడయ్యాయి. ప్రస్తుతం సంస్థకు దేశవ్యాప్తంగా నాలుగు ఉత్పత్తి కేంద్రాలు ఉండగా, ఐదో ప్లాంట్ త్వరలో అందుబాటులోకి రాబోతున్నది.

## వాట్సాప్‌లో కొత్త ఫీచర్స్.. ఇక్కడే మొబైల్ రీఛార్జ్!




ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ యూజర్ల కోసం.. ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్స్ పరిచయం చేస్తూనే ఉంది. ఇందులో భాగంగానే ఇప్పుడు మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జ్ చేసుకోవడానికి కావలసిన కొత్త సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. దీనికోసం పేయూతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంది. ప్రస్తుతం వాట్సాప్ పరిచయం చేసిన ఈ మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జ్ ఫీచర్ అనేది ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు దశలవారీగా అందుబాటులోకి వస్తుంది. ఇకపై పేటీఎం లేదా గూగుల్ పే వంటి ఇతర పేమెంట్ యాప్‌లతో పనిలేకుండానే.. నేరుగా వాట్సాప్ ద్వారానే రీఛార్జ్ చేసుకోవచ్చు. వాట్సాప్ హోమ్ స్క్రీన్‌పై ప్రత్యేకంగా రూపాయి ఐకాన్‌ను జోడించింది. రీఛార్జ్ చేయడానికి ఆ ఐకాన్‌పై ట్యాప్ చేయాలి. మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జ్ ఆప్షన్‌ను ఎంచుకుని, మీరు రీఛార్జ్ చేయాలనుకుంటున్న నెంబర్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. అది పూర్తయ్యాక, ఖాx, డెబిట్ కార్డ్ లేదా క్రెడిట్ కార్డ్ వంటి మీకు నచ్చిన చెల్లింపు పద్ధతిని ఎంచుకుని.. చెల్లింపును పూర్తి చేయాలి.

## ఆరు సీట్ల టెస్లా కారు.. వచ్చేసింది ఇండియా..



ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా.. భారత మార్కెట్లో మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఆరు సీట్ల సామర్థ్యం కలిగిన సరికొత్త 'మోడల్' లాంగ్ వీల్ బేస్ (ూఔదీ) వేరియంట్‌ను విడుదల చేసింది. దీని ఎక్స్-షోరూమ్ ధరను రూ. 61.99 లక్షలుగా నిర్ణయించారు. తాజా చేరికతో భారత్‌లో మోడల్ శ్రేణి ఇప్పుడు మొత్తం మూడు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. వీటి ధరలు రూ. 59.89 లక్షల నుండి ప్రారంభమై రూ. 67.89 లక్షల వరకు ఉన్నాయి. ఈ కొత్త వెర్షన్ ప్రధాన ఆకర్షణ దీని విస్తరించిన వీల్ బేస్. 3,040 మిమీ పొడవైన వీల్ బేస్‌తో రూపొందించిన ఈ కారులో 2o2o2 లేఅవుట్‌తో ఆరు సీట్ల కాన్ఫిగరేషన్‌ను అందించారు. స్టాండర్డ్ మోడల్‌తో పోలిస్తే, ఈ ఎల్‌డబ్ల్యూబీ వేరియంట్ వెనుక సీటు ప్రయాణికులకు మరింత విశాలమైన స్థలాన్ని (లెగ్ రూమ్), సౌకర్యాన్ని కల్పిస్తుంది. ముఖ్యంగా పెద్ద కుటుంబాలకు, ఎక్కువ మంది ప్రయాణించే వీలున్న కారు కోసం చూస్తున్న వినియోగదారులకు ఇది ఒక ఎంపికగా నిలుస్తుంది.ఫీచర్ల పరంగా చూస్తే, ఈ కారులో అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఫీచర్లు ఉన్నాయి. క్యాబిన్‌లో 16-అంగుళాల భారీ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డ్యూయల్ వైర్‌లెస్ ఛార్జింగ్ ప్యాడ్‌లు, హీటెడ్-వెంటిలేటెడ్ సీట్లు ఉన్నాయి. డ్రైవర్ సౌకర్యం కోసం హీటెడ్ స్టీరింగ్ వీల్, ఫ్రంట్ సీట్ల వద్ద థై సపోర్ట్ వంటి సౌకర్యాలతో పాటు వెనుక వరుసలో ఉన్న వారికోసం పిల్లర్-మౌంటెడ్ రియర్ ఏసీ వెంట్లను కూడా ఏర్పాటు చేశారు. టెస్లా సిగ్నేచర్ మినిమలిస్ట్ డిజైన్, ఏరోడైనమిక్ లుక్ ఈ కారు సొంతం.సామర్థ్యం విషయంలోనూ ఈ మోడల్ అగ్రస్థానంలో నిలుస్తుంది. ఇందులో అమర్చిన 88 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్, డ్యూయల్ మోటార్ సెటప్ ద్వారా ఒక్కసారి ఛార్జ్ చేస్తే ఏకంగా 681 కిలోమీటర్లు (ఔ్యూ సర్టిఫైడ్) ప్రయాణించవచ్చు.

# టెక్ దేశానికి వీసా ఫీజులు పెరుగుతున్నాయ్..!



జపాన్‌లో నివసిస్తున్న విదేశీయులకు, అక్కడికి వెళ్లాలనుకునే వారికి ఆ దేశ ప్రభుత్వం షాకింగ్ వార్త చెప్పింది. ఇమ్మిగ్రేషన్ కంట్రోల్ యాక్ట్‌కు సవరణలు చేయడం ద్వారా వీసా పునరుద్ధరణ (=వఅవఝశ్రీ), శాశ్వత నివాస (ూవతీఝఅవత్ =వంఱసవఅషఎ) రుసుములను భారీగా పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మేరకు ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ఏజెన్సీ ప్రతినిధి జపాన్ పార్లమెంటు దిగువ సభలో వివరాలను వెల్లడించారు.

**ప్రతిపాదిత కొత్త ఫీజుల వివరాలు**

ప్రస్తుత నిబంధనల ప్రకారం వీసా గడువుతో సంబంధం లేకుండా పునరుద్ధరణకు కేవలం 6,000 యెన్లు మాత్రమే వసూలు చేస్తున్నారు. అయితే కొత్త సవరణల ప్రకారం ఈ ధరలు ఆకాశాన్నంటనున్నాయి. 5 ఏళ్ల వీసా రెన్యువల్ కోసం ప్రస్తుతమున్న ఫీజు ఏకంగా 70,000 యెన్లకు పెరగనుంది. స్వల్పకాలిక వీసా (3 నెలలు అంతకంటే తక్కువ) పునరుద్ధరణకు సుమారు 10,000 యెన్లు ఖర్చవుతుంది. ఇక శాశ్వత నివాసం (PR) ఫీజు అత్యంత భారీగా పెంచుతున్నారు. ప్రస్తుతం 10,000 యెన్లు ఉన్న పీఆర్ రుసుము, ఏకంగా 2,00,000 యెన్లకు పెరగనుంది.

**గరిష్ట పరిమితులు ఖరారు చేసిన ప్రభుత్వం**

ఫీజుల పెంపుపై ప్రభుత్వం కేబినెట్ ఆమోదం కోసం ఇమ్మిగ్రేషన్ కంట్రోల్ యాక్ట్ సవరణలను సమర్పించింది. ఇందులో భాగంగా గరిష్ట ఫీజు పరిమితులను కూడా నిర్ణయించింది. శాశ్వత నివాసం కోసం గరిష్టంగా 3,00,000 యెన్ల వరకు వసూలు చేసే అవకాశం ఉంటుంది. ఇతర వీసా కేటగిరీలకు గరిష్టంగా 1,00,000 యెన్ల వరకు పరిమితి విధించారు. అదే సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దరఖాస్తుదారులకు ప్రభుత్వం ఊరటనిచ్చింది. అర్హతను బట్టి వారికి ఫీజులో తగ్గింపు లేదా పూర్తి మినహాయింపు ఇచ్చే నిబంధనలను కూడా అధికారులు పొందుపరిచారు.

**పెంపునకు కారణం ఏంటి?**


మారుతున్న పరిపాలనా అవసరాలు, ఇమ్మిగ్రేషన్ నియంత్రణ వ్యవస్థను మరింత బలోపేతం చేసే క్రమంలో ఈ ఫీజుల సర్దుబాటు తప్పనిసరని ప్రభుత్వం భావిస్తోంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, పర్యవేక్షణ ఖర్చులను భర్తీ చేయడానికి ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు.



## భగ్గుమన్న పశ్చిమాసియా

దేశీయ స్టాక్ మార్కెట్లు నేడు భారీ పతనాన్ని మూటగట్టుకున్నాయి. గత మూడు రోజులుగా కొనసాగుతున్న సానుకూల ధోరణికి బ్రేక్ వేస్తూ బుధవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు కుప్పకూలాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇరాన్-అమెరికా మధ్య ముదురుతున్న యుద్ధ మేఘాలు మదుపరుల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. నేటి ట్రేడింగ్ సెషన్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 756 పాయింట్లు పతనమై 78,516 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 198 పాయింట్లు నష్టపోయి 24,378 వద్ద ముగిసింది. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం ప్రపంచ మార్కెట్లను కుదిపేస్తోంది. అమెరికా విధించిన ఆంక్షలు, ఇరాన్ ప్రతిచర్యల నేపథ్యంలో హార్మూజ్ జలసంధి మూతపడటం చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ మార్గం గుండానే ప్రపంచంలోని 20% చమురు రవాణా జరుగుతుంది. తాజా దాడుల వార్తలు ఇన్వెస్టర్లలో ఆందోళన నింపడంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మదుపరులు మొగ్గు చూపుతున్నారు. యుద్ధం కారణంగా ఇటీవల ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 120 డాలర్ల మార్కును దాటడం భారత్ వంటి దిగుమతి దేశాలకు పెద్ద దెబ్బ. చమురు ధరలు పెరిగితే రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయి. తాజా గణాంకాల ప్రకారం, మార్చి నెలలో ద్రవ్యోల్బణం ఊహించిన దానికంటే ఎక్కువగా 3.3% కి పెరగడం, భవిష్యత్తులో ఇది మరింత పెరిగే అవకాశం ఉండటం మార్కెట్‌పై ఒత్తిడి పెంచింది. ద్రవ్యోల్బణం అదుపులోకి రాకపోవడంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తాయన్న ఆశలు ఆవిరయ్యాయి. 'వడ్డీ రేట్లు తగ్గకపోగా, ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి బ్యాంకులు మరింత కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది'

## యూఏఈకి 67 శాతం తగ్గాయ్




### సౌదీకి 45 శాతం క్షీణత

### ఈఈపీసీ డేటా వెల్లడి

న్యూఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశ ఇంజనీరింగ్ ఎగుమతులపై ప్రభావం చూపిస్తోంది. ఇంజనీరింగ్ ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఈఈపీసీ)గణాంకాల ప్రకారం.. మార్చి నెలలో యూఏఈకి ఎగుమతులు 237 మిలియన్ డాలర్లకు తగ్గాయి. 2025 మార్చిలో ఎగుమతులు 715 మిలియన్ డాలర్లతో పోల్చితే 66.8 శాతం పడిపోయాయి. సౌదీ అరేబియాకు సైతం మార్చి నెలలో ఎగుమతులు 248 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెలలో ఈ దేశానికి ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు 450 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంటే 45 శాతం తగ్గినట్టు తెలుస్తోంది. మొత్తం మీద మార్చి నెలలో దేశ ఇంజనీరింగ్ ఎగుమతులు క్రితం ఏడాది ఇదే నెలతో పోల్చిచూసినప్పుడు 1 శాతం పెరిగి 10.94 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2025--26) మొత్తం మీద ఇంజనీరింగ్ ఎగుమతులు అంతక్రితం ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూస్తే 5 శాతం వృద్ధితో 122.43 బిలియన్ డాలర్లకు చేరాయి. 2030 నాటికి ఇంజనీరింగ్ ఎగుమతులను 250 బిలియన్ డాలర్లకు (రెట్టింపు) చేర్చాలన్నది లక్ష్యం. గత ఆర్థిక సంవత్సరం వస్తు ఎగుమతుల్లో ఇంజనీరింగ్ వాటా 27.71 శాతంగా ఉంది. అమెరికా టారిఫ్‌లు బాదేసినా ఆ దేశానికి గత ఆర్థిక సంవత్సరంలో ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు 2.3 శాతం పెరిగి 19.6 బిలియన్ డాలర్లకు చేరాయి. జర్మనీకి 14.6 శాతం అధికంగా 4.96 బిలియన్ డాలర్లు, యూకేకి 18.2 శాతం అధికంగా 4.74 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. చైనాకు 32 శాతం అధికంగా 3.53 బిలియన్ డాలర్లు, కొరియాకి 3 బిలియన్ డాలర్లు (16.7 శాతం అధికం) చొప్పున ఎగుమతులు వెళ్లాయి.

**ఇవి ఎక్కువ -- ఇవి తక్కువ**

గత ఆర్థిక సంవత్సరంలో మోటారు వాహనాలు, కార్లు, టూ వీలర్లు, రాగి, ఐరన్ అండ్ స్టీల్, ఎలక్టరిక్ మెషినరీ ఎగుమతులు ఎక్కువగా జరిగాయి. అదే సమయంలో ఎయిర్‌క్రాఫ్ట్, స్పేస్‌క్రాఫ్ట్ విడిభాగాలు, మెడికల్, సైంటిఫిక్ ఇనుస్ట్రుమెంట్ల ఎగుమతులు తగ్గాయి.

# జోరుగా డాలర్ బిలియనీర్లు!

**2031నాటికి 51% పెరిగి దేశంలో 313 మందికి చేరవచ్చు**

**నైట్ ఫ్రాంక్ 20వ వెల్త్ రిపోర్ట్‌లో అంచనా**

**ప్రస్తుతం అమెరికా, చైనా తర్వాత భారత్‌లోనే అత్యధికంగా డాలర్ బిలియనీర్లు.**

**గడిచిన ఐదేండ్లలో దేశీయంగా 58 శాతం పెరిగిన సంఖ్య.**

ప్రపంచవ్యాప్తంగా యూహెచ్ఎన్‌డబ్ల్యూఐ జనాభాలో భారత్‌కు 6వ స్థానం.దేశంలో 35.4 శాతం అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ ముంబైకి చెందినవారే. సాంకేతిక, పారిశ్రామిక, క్యాపిటల్ మార్కెట్స్‌లో వేగంగా పెరుగుతున్న సంపద.డిజిటలైజేషన్, స్టాక్ మార్కెట్లు, ప్రైవేట్ క్యాపిటల్, కుటుంబ వ్యాపారాలు.. ఇలా అన్నీ సంపద సృష్టికి దన్నుగా నిలుస్తున్నాయి. భారత్‌లో సంపద పెరుగుదల.. విస్తరిస్తున్న దేశ ఆర్థిక వ్యవస్థను ప్రతిబింబిస్తున్నది. పెట్టుబడిదారులు, ఔత్సాహిక వ్యాపార-పారిశ్రామికవేత్తల్లో బలపడుతున్న నమ్మకానికీ అద్దం పడుతున్నది. శిశిర్ బైజల్, నైట్ ఫ్రాంక్ ఇండియా సీఎండీ వచ్చే ఐదేండ్లలో దేశంలో సంపన్నుల సంఖ్య భారీగా పెరుగనుందని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఓ తాజా నివేదికలో అంచనా వేసింది. 2031నాటికి భారత్‌లో అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ (నికరంగా రూ.282 కోట్లు, ఆపై సంపద కలిగినవారు-డాలర్‌తో పోల్చితే ప్రస్తుత రూపాయి మారకం విలువ ప్రకారం 30 మిలియన్ డాలర్లు, అంతకుమించి సొమ్మున్నవారు) సంఖ్య 26 శాతం ఎగబాకి 25,217 మందికి చేరవచ్చని గురువారం విడుదల చేసిన తమ 20వ వెల్త్ రిపోర్ట్ 2026 ఎడిషన్‌లో పేర్కొన్నది.అలాగే డాలర్ బిలియనీర్లు (రూ.9,400 కోట్లు సంపద కలిగినవారు-100 కోట్ల డాలర్ల సొమ్మున్నవారు) 51 శాతం ఎగిసి 313 మందికి పెరుగవచ్చున్నది. టెక్నాలజీ, ఇండస్ట్రియల్స్, డెట్-ఈక్విటీ, ఫారెక్స్, డెరివేటివ్స్, ఈటీఎఫ్, ప్రైమరీ, సెకండరీ మార్కెట్స్ వ్యాప్తంగా పెరుగుతున్న సంపద సృష్టే తమ అంచనాలకు కారణమని వివరించింది. కాగా, ప్రస్తుతం (ఈ ఏడాది ఆరంభంలో) భారత్‌లో అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ (యూహెచ్ఎన ్డబ్ల్యూఐ) 19,877 మంది ఉన్నారని, డాలర్ బిలియనీర్ల సంఖ్య 207గా ఉన్నదని నైట్ ఫ్రాంక్ ఈ సందర్భంగా తెలియజేసింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.